Reg. No. 1118.

# ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 25-9-1944 No 142

# హంగరీ పొలిమేరలో సోవియటు సేనలు

## ఎస్టోనియా రేవులవైపు పురోగమనం

మాస్కో, సెప్టెంబరు 23: కీగా సింగు శాఖ తీరానటాలిన్‌కు దక్షిణముగా 75 మైళ్లలోను, కీగా ఉత్తరంగా 100 మైళ్ల లోపుగల పార్నూ పట్టణం సోవియట్ల వశమైందని నూర్వల్ స్టాలిన్ ప్రత్యేక ప్రకటన తెలుపుచున్నది.

ఎర్రసైన్యం గస్తీ సైనికులు హంగరీ సరిహద్దుకు అతి చేరువలో చేరియున్నందున యీదినం వారు సరిహద్దునదాటి హిట్లరుయొక్క తుది మిత్రదేశమగు హంగరీలో ప్రవేశింపగలవని ఎంచబడుచున్నది. రెండు బలమైన సోవియటు దళాలు టాలిన్‌కు ఆగ్నేయములో ఎస్తోనియా రేవు పట్టణాలను హాప్సాలో పార్నూలనైపు పురోగమించుచున్నవి. హాప్సాలో టాలిన్‌కు వాయవ్యమున 55 మైళ్లలోను, పార్నూకీగాకు ఉత్తరమున లాట్వియా సరిహద్దుపాకు 40 మైళ్లలోను ఉన్నవి. అక్కడి జర్మనులకు పలాయన మార్గాన్ని బంధించేందుకు యీ విధంగా సోవియట్లు యీమార్గాలలో విజృంభిస్తున్నారు టాలిన్ ద్వారా తప్పించుకోలేకపోయిన సైనికులందరిని జర్మనులు యిక్కడ చేర్చియున్నారు.

మూడో బాల్టిక్ రంగం రష్యన్ సేనలు వాల్మీరా పట్టణమును అనేక జనావాసములను ఆక్రమించెను. కీగా తూర్పున కూడా రష్యన్ బలాలు 150 జనావాసములు పలు రైల్వేస్టేషనులు వశపరచుకొనెను. (రాయిటరు)

# నాజీనియంత మరణించెనా?

## హిట్లర్ గురించి జర్మనీలో వదంతులు

లండన్, సెప్టెంబరు 20: జర్మనీ చరిత్రలో అతి క్లిష్ట సమయమున హిట్లర్ ఎడంగా వుండిపోవడం గురించి జర్మనీలో పరిపరి విధాల అనుకుంటున్నారు. నాజీ అధికారులు హిట్లర్ పయనం గురించి ఏవేవో చెప్తున్నారు ప్రజల్లో నమ్మకం కలిగించడానికి.

జులై 20 వ తేదీ జరిగిన హత్యా ప్రయత్నంలోనే హిట్లర్ మరణించినాడని జర్మనీలో ప్రబలిన వదంతులలో ఒకటి.

హిట్లర్ సైనికసమస్యలతో యుద్ధవ్యూహ నిర్మాణంలో మునిగిపోయివున్నందున 'మైక్రోఫోన్' (రేడియో ప్రసారకయంత్రం) దగ్గరకు వచ్చి మాట్లాడ్డానికి కూడా ఆయనకు వీలులేకుండా వుంది అని పశ్చిమజర్మనీలోని పత్రికలు ప్రచారం చేస్తున్నాయి.

నాజీ నియంత మౌనం చాలా 'మంచిసూచన' అని కొందరు వాదిస్తున్నారు. జర్మనీలో విశ్వాసం తగ్గి, ప్రజల్లో నిస్పృహ నిరుత్సాహం ఏర్పడివుంటే, ఫ్రాన్స్ పతనకాలంలో ఫ్రెంచి అధికారులు చేసినట్లే రోజుకు పదిసార్లు మాట్లాడ్డం, పది ఉత్తరువులు చేరిచేయడం జరిగివుండేదట!

# గాంధీ - జిన్నా సంభాషణలు

## నేడు గంటన్నర జరిగెను

బొంబాయి, సెప్టెంబర్ 23: గాంధీ-జిన్నా సంభాషణలు నేటిదినము గంటన్నరసేపు జరిగెను. సాయంకాలము 5-30 గంటలకు ప్రారంభమై 6-55 గంటలకు పూర్తియయ్యెను. రేపు తిరిగి సాయంకాలం 5-30 గంటలకు ఉభయులు కలిసికొని సంభాషిస్తారు.

నేడు గాంధీజీ బిర్లాభవనంనుంచి ప్రార్థనలుజరుగు విశాల ప్రదేశానికి వెళ్లినప్పుడు ఆయనవెంట మిస్ ఎమిలీకిన్నార్డు అనే ఆంగ్లేయ గ్రంథకర్త్రికూడా గాంధీజీతో సంభాషిస్తూ వెళ్లెను. ఆమెకు 88 సం॥ వయస్సు. విద్యాబోధనా విధానమునందు యీమె యెక్కువగా కృషిచేస్తోంది. ఈమె చాలా గ్రంథాలు వ్రాసింది. 1891 సం॥లో యీమె యీదేశానికి వచ్చింది. గాంధీజీని చూచుటకై బొంబాయికి నిన్నరాత్రి వచ్చింది బిర్లాభవనంలోనే బసచేసియున్నది. గాంధీజీ కోరగలిసి యీమె సాయంకాల ప్రార్థనలకు పోవుచూ ఆజనతో సంభాషించగా, భగవత్ప్రార్థనా ప్రభావమునుగూర్చి ఆమెకు వివరించి దక్షిణాఫ్రికాలో ఉండగా తాను యీ ప్రార్థనా విధానమును అనుసరించితిని అని చెప్పెను.

# కాంగ్రెస్ నాయకుల విడుదల?

## బొంబయి సంభాషణలు ముగియగానే!

### ప్రభుత్వం ఆలోచిస్తోందని పార్లమెంట్‌సభ్యుని విశ్వాసం

లండన్, సెప్టెంబరు 22: పార్లమెంటు సభ్యుడున్ను, కార్మికపక్ష ప్రతినిధియు అయిన పెథిక్ లారెన్స్‌గారు నేడు అమెరికా యునైటెడ్ ప్రెస్సు విలేకరితో మాట్లాడుతూ ప్రసంగవశంగా తాను భారతీయ స్వరాజ్యహక్కుల్లో అత్యంత శ్రద్ధాసక్తులు తీసుకొంటున్నట్లున్ను, అయినా గాంధీ-జిన్నా సంప్రదింపుల ధోరణినిగురించి మాత్రం తానేమీ వ్యాఖ్యానించ లేనట్లున్ను చెప్పారు.

గాంధీ జిన్నా సంప్రదింపులు ముగిసి ముగిసిన వెంటనే కాంగ్రెసు నాయకులను బందిఖానాలనుంచి విడుదలచేసే విషయాన్ని శ్వేతభవనంలోని కొన్నివర్గాలవారు బహుసానుభూతిదృష్టితో పర్యాలోచిస్తున్నట్లు ఆయనగారి నమ్మిక.

కామన్సుసభ తిరిగి సమావేశమయినప్పుడు ఈ విషయాన్నిగురించి పార్లమెంటుసభ్యులు కొందరు సదరుసభలో ఒత్తిడిపెట్టనున్నారని కూడా తెలుస్తున్నది

# ఫ్రాన్స్-స్విజర్లండులకు తిరిగి రహదారి

బెర్నె, సెప్టెంబరు 23: ఫ్రాన్స దేశానికి స్విజర్లాండు దేశానికి మధ్య సరిహద్దు రహదారులు ఇంకేవరకు మూసుబడియుండెను. ఈ సరిహద్దు మార్గమిప్పుడు తిరిగి తెరువబడినది. జర్మనులకు యుద్ధఖైదీలుగా చేజిక్కియుండిన మిత్రపక్ష సైనికులు కొందరు తప్పించుకొనివచ్చి తటస్థరాజ్యమైన స్విజర్లండుకు చేరియున్నారు. ఈ రీతిగా తప్పించుకొనివచ్చిన మిత్రసైనికులు ఇప్పుడు స్విజర్లాండునుండి ఫ్రాన్సుకు చేరుటకు అవకాశ మేర్పడుచున్నదని స్విజర్లాండు ప్రభుత్వమొక ప్రకటన చేసింది హేగ్‌కన్వెన్షన్ అనబడు అంతర్జాతీయ ఒడంబడికలలోని 13 వ నిబంధన ప్రకారంగా యీ రీతిగా తప్పించుకొనివచ్చిన యుద్ధఖైదీలు స్విజర్లాండునుండి వెడలిపోవుటకు అనుమతింపబడును.

## బర్లిన్‌చేరటానికి పరుగు

మాస్కో, సెప్టెంబరు 23: బర్లిన్ నగరం ఎవరు తొందరగా చేరగలరనే విషయములో మిత్రసేనల మధ్య పోటీ గానున్నది. పశ్చిమరంగంలోని మిత్రదేశాలవారికంటె సోవియట్లు బర్లినుకు ఎక్కువ సమీపంలో నున్నట్లు రెడ్ స్టార్ పత్రిక దెలుపుచున్నది. పశ్చిమరంగంలో బ్రిటను అమెరికా సేనలు బర్లినుకు 328 మైళ్ళ దూరంలో నున్నవి. సోవియట్లు బర్లినుకు 316 మైళ్ళ దూరంలోగల రక్షణలపై దెబ్బ తీస్తున్నారు. రాయిటర్.

# యుద్ధ అపరాధులలో హిట్లరు పేరులేదు!

## కార్డెల్ హల్‌గారి ప్రకటనలోపం

లండను, సెప్టెంబరు 23: కూటపు రాజకీయవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:— యుద్ధాపరాధుల జాబితాలో హిట్లరు పేరున్నూ, ఇతర నాజీనాయకుల పేర్లున్నూ మిత్రమండలివారు చేర్చకుండా విడిచిపెట్టినట్లు నేనూట నిజంకాదని, అమెరికా విదేశాంగ కార్యదర్శియగు కార్డెల్‌హల్‌గారు గత సోమవారం అన్నారు. కాని కార్డెల్‌హల్‌గారికి యీ విషయమై సరిగ్గా తెలియదు. యుద్ధసంబంధ నేరముల విచారణకై మిత్రమండలిచే నియమింపబడిన విచారణ మండలి యుద్ధాపరాధుల జాబితాను తయారు చేసింది. కాని, యీ జాబితాలో హిట్లరు పేరున్నూ, హిమ్లరు పేరున్నూ, గోబెల్సు పేరున్నూ, ప్రస్తుతం చేర్చబడలేదు. గత అక్టోబరు 27 తేదీని ప్రభువుల సభలో సైరుస్సప్రభువు యుద్ధఖైదీలగూర్చి బగనిర్వచనం చేసియుండెను. గాలినిబట్టి యీ యుద్ధనేర విచారణమండలి విచారించదగిన నేరముల వ్యాప్తి చాలా పరిమితంగా ఉన్నది. ఇంతవరకు తయారుచేయబడిన యుద్ధాపరాధుల జాబితాలో 850 పేర్లు మాత్రమే కలవు. ఈ నేరస్థుల నేర విచారణ విషయములో విచారణకర్తలలోనే కొన్ని భిన్నాభిప్రాయములు ఏర్పడినవి. వివిధ మిత్రరాజ్యాలవారు యీ విషయములో తమ అభిప్రాయములను స్పష్టీకరిస్తేనే తప్ప యీ నేరవిచారణ మండలియొక్క వ్యవహారం విశేషంగా సాగదు. సెపోలియనుకు ద్వీపాంతరవాసశిక్ష విధించినట్లుగానే హిట్లరును కూడా సాధారణ రాజకీయ నేరస్థునివలెనే భావించి నేర విచారణచేసి ప్రశ్నశిక్ష విధించవలెనా? అలా కాకపోతే యుద్ధనియమములను ఉల్లంఘించినాడనే కారణాలచేత సైకవ్యవహార విచారణమండలియెదుట న్యాయవిచారణ జరిపి చవలెనా? ఈవిషయమైన మిత్రరాజ్యాలు ఒక స్థిరనిర్ణయం చేస్తేనే తప్ప యుద్ధాపరాధుల జాబితాలో హిట్లరు పేరును తదితరనాజీనాయకుల పేర్లను చేర్చుట సంభవించదు.

## 'డెయిలీ మెయిల్' ఆరోపణ:

వాషింగటను, సెప్టెంబరు 21: అమెరికను వ్యాపారస్తులకు ఫ్రాన్సుకు పోవడానికి ఏవిధమైన అనుమతులూ ఇవ్వలేదని అమెరికను విదేశాంగమంత్రి కార్డెల్ హల్ 'డెయిలీ మెయిల్' ఆరోపణకు సమాధానంగా ప్రకటించాడు.

# చాంగ్‌కైషేక్ సహాయాన్ని బ్రిటన్ నిరాకరించెనా?

## జపానువారు బర్మాను జయించినప్పుడు

వాషింగ్టను, సెప్టెంబరు 21: రిపబ్లికను ప్రతినిధియైన కాల్విన్ జాన్సనుగారు ప్రతినిధి సభలో ప్రసంగిస్తూ, బ్రిటిషువారు గనక అధికవేగ రాజకీయాల నాటకమాడకుండా వుండి వున్నట్లయితే మిత్రమండలివారు ఈపాటికి హాంకాంగులో తిష్ఠవేసుకొని వుండేవారని ఒక కొత్త నేరారోపణ చేశారు. పెద్దయెత్తు ఆసియాయుద్ధ వ్యూహాలకోసం చీనా సేనలను ఉపయోగించుకొనుటకు గనక సమ్మతిస్తే, అందువల్ల కాంతిసభలో గట్టిగా పరిశీలింపదగ్గ ఆధారమొకటి చీనాకు లభిస్తుందనీ, అది ఒక మహాప్రబలమైన ఆసియారాజ్యంగా పరిణమించుటకు సమ్మతించినట్లవుతుందనీ, అలాగనక పరిణమిస్తే అది బ్రిటిషు సామ్రాజ్య నిర్మాణబంధాలకే ఎసర్లుపెట్టి, పెదిరింపులకు దిగినా దిగవచ్చునని ఇత్యాది కారణాలచేత బర్మాయుద్ధ సందర్భంలో చీనాసేనల ఉపయోగానికి తమసమ్మతి నివ్వుటకు బ్రిటిషువారు కావలెనసే నిరాకరించినట్లు జాన్సనుగారు చెప్పారు. ఒకానొకప్పుడు దూర ప్రాచ్య పరిస్థితి మహాఅధ్వాన్నంగా వుండిందనీ, అప్పుడు జనరల్ స్టిల్వెల్లును మాంటుబాటను సహాయకోద్యోగంనుంచి తప్పించవలెనని బ్రిటిషువారు యత్నించినట్లు కూడా చెప్పుకున్నారనీ, అటువంటి సమయంలో మార్షల్ చియాంగ్‌కైషేకు తనంతదానంతట ముందుకువచ్చి రెండు చీనాసేనా వాహినులను మీయిష్టం వచ్చినట్లు ఉపయోగించుకొండని ఇవ్వబోతే బ్రిటిషువారు చేతులారా ఆ సహాయాన్ని నిరాకరించారనీ, తత్ఫలితంగా బర్మా మూడేమూడు జవాను దళాలతో వ్రేళ్లంట కూలిపోయి జపాను పాదాక్రాంతం కావలసివచ్చిందనీ, అఖరుకు ఇందు మూలాన అనుషంగికంగా చీనాదేశానికి మరి రాకపోకలు లేకుండా సేలమార్గం బందయిపోయిందనీ జాన్సనుగారు వివరాలతో సహా నిరూపించారు. కార్మాసంరక్షణకు నైనీయులచేతుల్లో పెట్టి తద్వారా దానిని నిలుపుకొనేకంటే జపానువారి దురాక్రమణకు దానిని వదలిపెట్టివేసి నిశ్చింతగా ఉండడమే మెరుగని బ్రిటిషువారు నమ్మినట్లుకూడా ఆయన చెప్పాడు.

# యాప్‌దీవిపై విమానదాడి

## మిత్రదేశాలపై ఫిలిపైన్సు యుద్ధప్రకటన

లండన్, సెప్టెంబరు 23: ఫిలిపైన్సులో జపానువారు నియమించిన ఫిలిపైన్సు అధ్యక్షుడు జోస్ పి. లారెల్‌గారు బ్రిటను అమెరికా దేశాలమీద యుద్ధం ప్రకటించాడని జపాను డ్రోమోవార్తాసంఘం ప్రకటించెను.

### యాప్‌దీవిపైదాడి

కొరొలైన్సులోని యాప్ దీవిని అమెరికా నౌకా వాహకవిమానాలు సెప్టెంబరు 21 తేదీని దాడి గావించెనని శనివారం రాత్రి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది. పెలెల్యూదీవిలో అమెరికా నౌకాబలాలు నిలుకడతో తిన్నగ పురోగమిస్తున్నాయి. ఆదీవిలో ముప్పాతికభాగం మిత్రవశమైయున్నది.

## స్టాలినుతో బ్రిటను అమెరికా రాయబారుల సంభాషణ

మాస్కో, సెప్టెంబరు 23: బ్రిటను అమెరికారాయబారులు నేటిదినం స్టాలిను గారిని సందర్శించి స్వీకృత నిర్ణయములను వారికి తెలిపిరి.

# ఆర్నెమ్‌లో భీషణయుద్ధం

## పట్టణానికి 5 మైళ్లలో మిత్రకలయిక:

## నిజ్మిగెన్‌వద్ద తీవ్రశత్రు ప్రతిఘటన

లండన్, సెప్టెంబరు 23: హాలెండులో మిత్రసేనలు స్థావరం ఐండ్ హోవెన్ మొదలు లెక్‌నది దక్షిణపు ఒడ్డువరకు విస్తరించిందని "సుప్రీమ్" కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. బలీయమైన మిత్రపారాషూట్ సేనలు మరికొన్ని హాలెండులో ఈ మధ్యాహ్నం కొత్తగా దిగినవి.

జర్మన్ సేనలు ఎడతెరిపిలేకుండా అగ్నివర్షం కురిపిస్తున్నప్పటికీ బ్రిటిష్ పారాషూట్ దళాలు కొన్ని ముందుపోయి ఆర్నెమ్ వద్ద బ్రిటిష్ పారాషూట్ సైనికులను కలుసుకోగలిగినవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నారు.

ఆర్నెమ్‌లో యుద్ధ పరిస్థితి ఇప్పటికీ క్లిష్టంగానే వున్నది. మిత్రపారాషూట్ సేనలకు, జర్మనులకు మధ్యఘోరాతిఘోరమైన యుద్ధం సాగుతున్నది.

వైమానిక దిశవభాగంలో నిజ్మిగెన్ ప్రాంతాన 23-వ తేదీ రాత్రి అంతా భీషణయుద్ధంసాగింది. జర్మనులు అనేకఇండ్లనే బలీయమైన రక్షణస్థానాలుగా మార్చివేశారు. వీటిలో అనేకం అగ్నిజ్వాలలకు ఆహుతి అయినవి. నిజ్మిగెన్‌నుంచి పురోగమిస్తున్న ఒక బ్రిటిషుదళం లెక్‌నది దక్షిణపు ఒడ్డునుచేరి పారాషూట్ సేనలను కలుసుకున్నదని అధికారప్రకటన.

## ఆర్నెమ్ జ్వాలామయం!

జ్వాలామయమై, నరకతుల్యంగా పరిణమించిన ఆర్నెమ్ ప్రాంతమంతటా ఇప్పటికి ఆరురోజులనుంచి బ్రిటిషు పారాషూట్ దళాలు జర్మనులు విరామంలేకుండా సాగిస్తున్న విజృంభణకు లొట్టుకోగలనుకున్నారని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. వాయవ్యదిశగా జర్మనీ సరిహద్దును మిత్రసేనలు చేరకుండా ప్రతిఘటించాలన్నదే జర్మనుల సంకల్పం. నిజ్మిగెన్‌కు ఉత్తరంగా రెండు మైళ్లలో జర్మను రక్షణలకు ఛేదించిన మిత్రకవచదళాలు ఎల్స్ట్ అనే పట్టణాన్ని చేరినవి. ఎల్స్ట్ శత్రుపారాషూట్ దళానికి 5 మైళ్ల దూరంలో వున్నది. ఎల్స్టుదాటి పురోగమించిన ద్వితీయసైన్యభాగాలు బుధవారంనాడు ఆర్నెమ్‌కు దక్షిణంగా దిగిన మిత్రసేనను కలుసుకున్నవి. కాని, ఇప్పటివరకు జనరల్ డిప్రీస్ సేనలు, బుధవారంనాడు దక్షిణంగా దిగినపారాషూట్ సేనలు కలవలేదు. లెక్‌నదిపై (నెదర్ రిన్) వున్న ఒక వంతెన వీటి రెంటినీ వేరు వేస్తున్నది.

## జర్మనులదాడి

జర్మనులాంకు, కాల్బలదళాలు మిత్రసేనలకుపార్శ్వంపై దెబ్బ సరిహద్దునుంచి తీవ్రమైనదాడి జరిపి మిత్రసేనలలోకి జొరపడగలిగినవి. తత్ఫలితం శత్రువును తరిమివేయడం జరిగింది. జర్మనులు యూడిక్, వెఫెల్‌కు మధ్యగా చొచ్చుకువచ్చారు. నెదెర్‌రిజన్ రైన్‌నదికి ఒకపాయ.

దక్షిణ మధ్యహాలెండులలో వెఫెల్ వద్ద మిత్రసేనల రాకపోక సౌకర్యాలు ఛేదించబడినవని జర్మను ప్రకటన.

## యూరప్ యుద్ధాంతం:

### ఐసెన్‌హోవరు సూచన

లండన్, సెప్టెంబరు 24: జర్మనీ మిలిటరీ పరిస్థితి హీనంగా ఉన్నదనీ, తూర్పు, పశ్చిమ, దక్షిణ దేశములందు జరుగుతున్న దెబ్బలకు జర్మనులు ఎంతకాలం లొట్టుకోగలిగితే అంతకాలం యూరప్ యుద్ధం సాగుతుందనీ ఐసెన్‌హోవరు పత్రికాప్రతినిధులకు చెప్పాడు. యూరప్ యుద్ధం ఇంతకాలం జరుగుతుందని స్పష్టంగా చెప్పలేనన్నాడు

# మోసిల్లీపైగాశత్రుతిరోగమనం

లండన్, సెప్టెంబరు 23: దక్షిణదిశన జనరల్ పాచ్ అధ్వర్యంక్రింద పోరాడుతున్న అమెరికన్ సప్తమసైన్యం మోసిల్లీ నదిపైగా జర్మనులను తరిమివేస్తున్నదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుతం భీషణయుద్ధాలు చెలరేగుతున్నవి. కాని మిత్రసేనల ఒత్తిడిని ఎదుర్కొనడానికి జర్మనులకు పూర్తిగా ఏ ఒక్క సైనికదళము లేదు. స్విస్ సరిహద్దుమొదలు ఎపినాల్ కాల్వవరకు మిత్రసేనల వొత్తిడి సాగుతున్నది.

మోసిల్లీ నదిపై బ్రిడ్జిహెడ్‌ను ఏర్పాటు చేసుకున్న సప్తమసైన్యం నదికితూర్పుగా రిమిరిమాంట్ సమీపంలో ప్రధాన లక్ష్యాలను పట్టుకొన్నది.

మోసిల్లీనది లోయ ఎగువభాగంలో జర్మనులు ఇప్పటికీ తీవ్రప్రతిఘటనసే సాగిస్తున్నారు.

మోసిల్లీనది ఒడ్డునవున్న రక్షణ స్థానాలనుంచి తరిమివేయబడిన జర్మనులు సీలీ నదికి తూర్పుగా 5 మైళ్లలో మెర్జ్‌కో మెనీ మధ్యవున్న కొత్తస్థానాలకుచేరారు.

ఆకెన్ మొదలు లక్జెంబర్గు సరిహద్దువరకు యుద్ధరంగంలో జర్మనులు అదనపుబలాలను ప్రయోగించారు. వరసవరసగా ఎదురుదాడులు సైతం సాగుతున్నవి.

## ఐసెన్‌హోవర్ మోకాలికి గాయం

లండన్, సెప్టెంబరు 24: ఫ్రాన్సులోని అడుసు భూభాగంలో ఇటీవల జనరల్ ఐసెన్‌హోవర్ విమానానికి ప్రమాదం సంభవించి కూలిపోయిందని వాషింగటనుంచి అమెరికన్ రేడియో ప్రకటన తెలియజేస్తున్నది. ఐసెన్‌హోవర్‌కు మోకాలు ఇరుకి గాయపడిందనీ ఇప్పుడు బాగా నయమైందనీ కూడా ఇదే ప్రకటనవల్ల తెలుస్తున్నది.

# దేశీయ వైద్యపరీక్షలు

## నిర్ణీత తేదీనాడు జరుగును

### విద్యార్థుల సమ్మెగూర్చి ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 24: మద్రాసు ప్రభుత్వంవారు క్రింది ప్రకటన గావిస్తున్నారు:—

దేశీయ వైద్యపాఠశాల విద్యార్థులు ఇటీవల ప్రారంభించిన సమ్మెవిషయమై కొన్ని పత్రికలు గావించిన సమర్థనలను ప్రభుత్వంవారు పరిశీలించిరి.

ప్రభుత్వంవారికి విద్యార్థులవద్దనుండి ఇప్పటికిమూడుపిటిషనులు చేరినవి. మొదటి పిటిషను 1943 సం॥ఆగస్టు 16-వ తేదీ పంపబడెను. ఇందులో సంతకములు లేవు. కాని పాఠశాల ప్రిన్సిపాలుగారు పంపిన ఈపిటిషను ప్రతిపై ప్రభుత్వమువారు తగు విచారణ సలిపిరి. 1943 సెప్టెంబరులో జరిగిన పరీక్షల విషయమై ప్రభుత్వ పరీక్షల కమిషనరుగారు పంపిన నివేదికను ప్రభుత్వమువారు పరిశీలించిరి. యల్. ఐ. యం. కోర్సు అయిదు సంవత్సరములుండవలయుననియు, అప్రెంటిస్ పిటిషనులకై జరుపబడు క్లినికలు పరీక్షలు కొంతకాలంవరకు ఆపుచేయబడునని యు ప్రభుత్వంవారు ఉత్తరువులు ప్రకటించిరి. విద్యార్థులు తమ పిటిషనులలో తెలిపిన ముఖ్యకోరికలు ఇవి రెండే. యిట్టి ఉత్తరువులు ప్రకటింపబడినను విషయం విద్యార్థులకు తెలియుననియే ప్రభుత్వంవారు తలచుచున్నారు.

ఈ సంవత్సరం మార్చి 10 వ తేదిన విద్యార్థులు మరొక పిటిషను పంపిరి. కాని ఇది ప్రిన్సిపాలుద్వారా పంపబడనందున ప్రభుత్వంవారు దీనిని తిప్పిపంపిరి. మరల ఈ పిటిషను ప్రభుత్వంవారికి ప్రిన్సిపాలుద్వారా రాలేదు.

ఈ సంవత్సరం ఆగస్టు 31 వ తేదిన విద్యార్థులుపంపిన పిటిషను ప్రిన్సిపాలు రిమార్కులతో సెప్టెంబరు 5 వ తేదిన ప్రభుత్వంవారికి చేరినది. ఇటీవల కొన్ని సంవత్సరములనుండి దేశీయవైద్య పరీక్షలలో ఉత్తీర్ణులగుచున్న విద్యార్థులసంఖ్య అత్యల్పమగునన్న విషయముగూర్చి విచారణ సలుపవలయునని ఆ పిటిషనులో కోరబడినది. ఈ పిటిషనుపై ప్రభుత్వంవారు ఆలోచన సలుపుచున్నారను విషయం విద్యార్థులకు తెలియును.

ఈ మూడు పిటిషనులలో విద్యార్థులు తెలిపిన విషయములనన్నిటిని ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు. ఇందుకు సంబంధించిన కొన్ని వివరములను తెలుపవలెననికూడ ప్రభుత్వపరీక్షల కమిషనరుగారిని కోరియున్నారు.

సెప్టెంబరు 7 వ తేదిన కొంతమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేదు 8 వ తేది నాడుకూడవారు గైరుహాజరైరి. అందుపై విద్యార్థులు సర్టిఫికేట్లకు రానిపక్షమున పాఠశాల 11 వ తేదికంటే మూతబడునని నోటీసుబోర్డులో ప్రకటింపబడెను. విద్యార్థులు అదేవిధంగ పాఠశాలకు రానందున 11 వ తేదిన పాఠశాల మూయబడెను తనకు ఉచితమని తోచిన క్రమశిక్షణ చర్యను ప్రిన్సిపాలుగారు తీసికొనిరి.

ఈ సమయంలో ప్రిన్సిపాలుగారు తీసికొన చర్యల విషయమున జోక్యం కలుగజేసికొనుట ఉద్దేశం ప్రభుత్వంవారికి లేదు. విద్యార్థులు పాఠశాలకు తిరిగి వచ్చుటకు పాఠశాల మూసియుండుటయు. విద్యార్థుల కిట్టి ఉద్దేశ మున్నట్లు తుదిజాబు కనబడుట లేదు. కాని, మామూలు ప్రకారం ఈ నెలలో జరుగవలసిన పరీక్షలను జరుపవలయుననియే ప్రభుత్వం నిర్ణయించిరి. పాఠశాల మూయబడినను విద్యార్థులు పరీక్షలకు హాజరుగావచ్చును.

### ప్రిన్సిపాలు ప్రకటన

సి. పుల్లారెడ్డి, కె సి. షణ్ముగరత్నం, పి. సుదర్శనరావు, పి. కేశవనునాయుడు, ఎ. సదాశివము అను 5 మంది విద్యార్థులను దేశీయవైద్యపాఠశాలనుండి వెడలగొట్టుటకు ప్రిన్సిపాలుగారు ఉత్తరువులు ప్రకటించియుండిరి. ఈవిద్యార్థులు కూడ రేపటినుండి జరుగు పరీక్షలకు హాజరు కావచ్చునని నేటిదినము ప్రిన్సిపాలుగారు ఒక ప్రకటన గావించిరి.

## పాలకవర్గం తీర్మానం

దేశీయవైద్యపాఠశాల పరిపాలకవర్గం సమావేశం నిన్న జరిగినపుడు విద్యార్థులవిన్నపం అధికారులవిచారణయందున్నదనియు, ప్రిన్సిపాలు చర్యపై తమకు అభిప్రాయం చేసికొనుటకు అవకాశం గలదనియు తెల్పుచు తీర్మానించెను. విద్యార్థులు తమకు ఏవిషయం తెలియజేయకుండా సమ్మెకట్టినియు, సమ్మెకట్టిందుకు తమపాఠశాలయు 25వ తేదీ పరీక్షలకు హాజరయినచో, వారిపన్నపం సానుభూతితో విచారింపబడునని ఆ తీర్మానమునందు తెలుపబడెను.


# సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

హోమ్యో పతిక్
భారత్ హోమ్యోఫార్మసీ
పోస్టు బాక్సు - 88. లక్నో
ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
బి.సి. హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

## కావలెను

అడోని, సెయింట్ ఆంటోనీస్ ఆర్. సి. హెచ్. యిలిమెంటరీ స్కూలులో ఉద్యోగమునకు సెకండ్‌గ్రేడ్ లేటెస్ట్ ట్రెయిన్డ్ టీచర్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హెచ్చు ధరల ఆలవెన్సుతో జీతము రు 40/- లు. హైయ్యర్ యిలిమెంటరీ ట్రెయిన్డ్ టీచర్ల ఉద్యోగమునకు గూడ ఖాళీ లున్నవి. దరఖాస్తులు కరెస్పాండెంటుకు పంపుకొనవలెను.

WANTED

WANTED IMMEDIATELY Special Agents on decent terms in the following centres of the Districts named hereunder:

Vizag Dist.: Vizagapatam, Palkonda, Chicacole, Bobbili, Anakapalle & Jeypore.

Anantapur Dist.: Tadpatri, Guntakal and Dharmavaram.

Cuddapah Dist.: Rajampet, Yerlagunta.

Kurnool Dist.: Dhone, Nandikotkoor, Cumbum.

Nellore Dist.: Kanigiri, Gudur, Kavali.

Chittoor Dist.: Madanapalle, Pakala, Chittoor, Kuppam.

Previous experience and Guarantee essential.

Apply to:—
New India Assurance Co., Ltd.,
Nos. 4/5, First Line Beach,
Madras.

మనవి

కాగితము పగయిరాలకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మాగ్రంథములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry.)

బిత్తమారుక డైమండ్ వర్క్స్
చెన్నపట్నం
ఉన్నతమైన తయారింపు
యజమానులు:
చెన్నరాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

పాలసుగంధితైలం
పాదమెహము, మేహపొడలు, మధుమేహ, చర్మరోగములకు. కీళ్లవాతములకు మొదలగువానికి ఉపయోగము. 20 ఔన్సుల సీసా. 2-8-0 వి.పి. అ.10
డి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా
మద్రాసు బ్రాంచి:—7, పినమొదలియిధి, పార్కుటౌన్, సెల్టన్ టాకీస్ ఎదురుగ.

వేణి హెయిర్ టానిక్

సమస్త తలవ్యాధులను నివారించి పట్టు కుచ్చులాంటి జంట్రుకలను పెంచుటకు వేణి తలగడ నూనె వాడుడు.
సోల్ ఏజంట్లు:
వెహాన్ కెమికల్ వర్క్సు
(రిజిస్టర్డు)
బెజవాడ.

## ఉడుదుమా ప్రాజెక్టు

కలకత్తా, సెప్టెంబరు 21: ఉడుదుమా స్కీమునుగూర్చి బిహార్, మదరాసు ప్రభుత్వాలకు ఒడంబడిక జరిగిందని, కొద్దిరోజుల్లోనే ఒడంబడిక మరతులగూర్చిన ప్రకటన రెండు ప్రభుత్వాలు ఏకకాలమందు ప్రచురిస్తారని పత్రికలలో ప్రకటించబడిన వార్తనిమిత్తమై యిచ్చట విచారించగా, ఒడంబడిక యింకా జరగలేదని, రెండు ప్రభుత్వాలవారు యింకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచున్నవని తెలుస్తున్నది.

## వేగంకావాలి

నిఖిలోత్కళ ఆంధ్రమహాసభ తీర్మానాలు

కటకం, సెప్టెంబరు 22: ఒరిస్సాలో ఆంధ్రుల కోర్కెలు దిన్న నిఖిలోత్కళ ఆంధ్రమహాసభలో ఈ క్రింది తీర్మానాలు గూడ వర్ణక్తి పరుపబడెను.

(1) ఈ మహాసభ జయపురం మహారాజాగారు ఉడుదుమా హైడ్రోఎలెక్ట్రిక్ స్కీమునుగూర్చి చేసిన, చేస్తున్న ప్రయత్నములు మదరాసు ప్రభుత్వంతో చేసిన ఒడంబడికను సంపూర్ణంగా ఆమోదిస్తూ, కొందరు ఓర్వక చేస్తున్న వ్యతిరేక ప్రచారం వారా ప్రమాదకరమని గర్హిస్తూ, యీ విషయం మదరాసు, ఒరిస్సా ప్రభుత్వాలు వెంటనే ఒడంబడికకు రావలసిందని, కోరుచున్నది.

(2) కోరాపుట్టి, గంజాంజిల్లాలకు పంపబడే ఆఫీసర్లకు ఒరిస్సా, తెలుగు భాషలు సంపూర్ణంగావచ్చి ఉండవలెననియు మహాసభవారి అభిప్రాయం.

(3) ఉద్యోగాల విషయంలో ఆంధ్రుల హక్కులను సంరక్షించుటకుగాను పబ్లిక్ సర్వీసు కమీషనులో ఒక తెలుగు మెంబరును నియోగించవలెనని, గవర్నరుగారికి ఆంధ్ర అల్పసంఖ్యాకులవిషయంలో సలహాయిచ్చుటకు ఒక తెలుగుసలహాకారుని నియోగించవలెనియు సభవారి అభిప్రాయము.

(4) గంజాం - కోరాపుట్టి జిల్లాలలోని ఆంధ్రభాగములను తిరిగి మదరాసులో కలపవలసి దనియుమహాసభవారి అభిప్రాయం.

(5) ఒరిస్సాలో ఆంధ్రులకు విద్యా సౌకర్యములు సంతృప్తికరంగా లేవుకాబట్టి యీ క్రింది విషయాలలో సౌకర్యాలను యివ్వవలసిందు యీ మహాసభవారి అభిప్రాయము. (1) తెలుగుపిల్లలకు తెలుగు గ్రామాలలో బోధన జరగవలెను. (2) రేపల్లె కాలేజీలో తెలుగుభాషబోధించుటకు తగిన సౌకర్యాలు యివ్వవలెను.

(3) తెలుగు ప్రాంతాలలో వెంటనే ప్రాథమిక పాఠశాలలు పెట్టవలెను. (7) మెడికల్, లా కాలేజీలలో స్పెషల్ ఉచిత విద్యాసౌకర్యములు కొందరికి ఆంధ్రబాలికలకు వుండవలెను. (8) సంగీతం సౌకర్యం ఇవ్వటంలో ఆనవసర విచక్షణ వుండరాదు (9) బరంపురం తెలుగు ఉపాధ్యాయినీ శిక్షక శిక్షణశాలను పునరుద్ధరింపవలెను.

సంయుక్త నియోజకవర్గములలో గంజాం జిల్లాలో ఆంధ్రులకు కొన్ని రిజర్వ్‌స్థానాలు, గవర్నర్ నామినేట్ చేసేవారిలో పరరు ఆంధ్రులు కావలెను.

### గూడావల్లి హైస్కూల్ ప్రారంభోత్సవం

నెల్లూరు, సెప్టెంబరు 22: పురజనులచే స్థాపింపబడిన నూతన కమిటీ హైస్కూలు ప్రారంభోత్సవము శ్రీ కె. వి. కృష్ణయ్య చౌదరిగారిచే జరుపబడినది. ఆ సభకు శ్రీ డి. రామయ్యనాయుడుగారు విద్యాశాఖాధికారి అధ్యక్షత వహించిరి.

### భట్టిప్రోలు హైస్కూల్ ప్రారంభోత్సవం

నెల్లూరు, సెప్టెంబరు 22: రేపల్లె తాలూకా భట్టిప్రోలు పురప్రముఖులచే స్థాపింపబడిన శ్రీ తిమ్మన మల్లిఖార్జునరావు మిడిల్ హైస్కూలు ప్రారంభోత్సవ సభ శ్రీ డి. రామయ్యనాయుడుగారు, జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షత క్రింద జరిగెను.

పాలకొల్లు: పంచాయతీ కోర్టుకు 18 వ తేదీన పాలకుర్తి వెంకట వరదరాజులుగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

### సిపాయిలకు భూములు

అనంతపురం, సెప్టెంబరు 21: యుద్ధానంతరము తిరిగివచ్చు సిపాయిలు మొదలగువారికి జీవన సమపాయములు కల్గించుటకుగాను కొంతభూమిని ప్రత్యేకించుటకు ప్రభుత్వము వారి యోచనలో నున్నట్లున్నది. అందుకొరకు ఉచితమగు స్థలములను పరీక్షించి నిర్ణయించుటకు ప్రత్యేకోద్యోగి శ్రీ థామస్‌గారు కొన్నిదినముల క్రితము ఇచటికి వచ్చియుండిరి. సాగుకోయిలతో చర్చించి కల్యాణదుర్గం తాలూకా గోళ్లగ్రామములోని సుమారు 3 వేల ఎకరాలభూమిని అందుకొరకై సూచివచ్చిరని తెలిసినది. స్వ. వి.

అనంతపురం: జిల్లాస్థానికసంస్థలమండలి శ్రీ॥ శ్రీ॥ అధ్యక్షులు శ్రీ పైకి లక్ష్మయ్యగారును, అనంతపురం ఛేర్మన్ రహీముతుల్లా సాహెబుగారును ఆంధ్ర యూనివర్సిటీ సెనేటుసభ్యులుగా ఎన్నికొనబడిరి.

## బ్రిటనులో నూనెబావులు

### మూడులక్షలటన్నుల క్రూడ్ ఆయిలు ఉత్పత్తి

లండను, సెప్టెంబరు 22: యుద్ధ మస్తరంగ సాగుచున్న సమయంలో బ్రిటనులో ఒక ప్రదేశమునందు నూనె బావులు కనిపెట్టబడెననియు, ఇంజనియరుల కృషిఫలితంగ ఈ బావులనుండి నూనె తీయబడుచున్నదనియు, నేను అధికారప్రకటన గావింపబడినది. ఇదివరలనే ఈ నూనె బావులున్న ప్రదేశానికి పత్రికా ప్రతినిధులు తీసికొనిపోబడిరి. ఈ ప్రదేశంలో దాదాపు 200 బావులనుండి నూనె తీయబడుచున్నది. ప్రేమనుగ క్రూడ్ ఆయిలు బావులనుండి తీయబడుచున్నది. దీనినుండి పెట్రోలు, లూబ్రికేటింగు ఆయిల్సు, విమానాలకు కావలసిన నూనెలు తయారగుచున్నవి. ఇంతవరకు దాదాపు 3 లక్షలటన్నులనూనె తీసుకుబడినది. 1300 చదరపుమైళ్ల విస్తీర్ణ ప్రదేశములకు ఇంజనీయర్లు పరిశోధనలు జరిపిరియు కొన్నిప్రాంతాలలో నూనె, బొగ్గు లేదితర ఖనిజాలు కొత్తగ కనిపెట్టబడినవనియు అధికారప్రకటన దెలుపుచున్నది.

## రహస్య సమావేశాల నిషేధం

### డిఫెన్సు రూల్సు సవరణ

ఢిల్లీ, సెప్టెంబరు 22: ప్రభుత్వ ప్రకటనయిట్లు గలదు:—యుద్ధకారములు గరిసుటకు మిలిటరీ వారి మాదిరిగ డ్రిల్లు చేయుట నిషేధించుచు 1940 ఆగస్టులో ప్రభుత్వమువారు ఉత్తరువులు జారీ చేసిరి. ప్రైవేటు "సైన్యాలు" పెరుగకుండా చేయుట కదే ఉద్దేశింపబడింది. శాంతిభంగం కలిగే అవకాశాలు గల రహస్య పార్టీ సమావేశాలు గూడ నిషేధింపవలసిన ఆవశ్యకం యిప్పుడు కలిగింది. అంతేకాక, ఏ రాజకీయ లేక సాంఘిక సంస్థగాని ఒకసమావేశం జరిపినచో ముందుగ స్థానిక అధికారికి జిల్లా మేజిస్ట్రేటు లేక పోలీసుకమిషనరకి ముందుగా తెలియజేయాలని విధించబడెను. ఈ నూతన అధికారాలు 58 డిఫెన్సు రూలుకి అనుబంధంగ చేర్చబడి నేడు ప్రకటించబడినవి. కొన్ని అధికారేతర సంస్థలు ప్రభుత్వం మాత్రం చేయవలసిన పనులను తాము చేయబూనుకుంటున్నందున వాటిని వారించుటకి సవరణ ఉద్దేశింపబడెనిదికాని న్యాయమగు చర్యలు నిరోధించుటకు కాదు.

అ. ప్రె.

## అల్లాబక్షు హత్యకేసు

### అప్పీలులో తీర్పు

కరాచి, సెప్టెంబరు 22: సింధు మాజీ ప్రధాని అల్లాబక్షు హత్యకేసులో క్రింది కోర్టులో శిక్షింపబడిన 7 మంది దాఖలు చేసిన అప్పీలుపై చీఫ్ కోర్టువారు నేటి దినం తీర్పు చెప్పిరి. ముగ్గురిపై విధింపబడిన మరణదండన మరి ముగ్గురిపై విధింపబడిన శిక్ష భాగుపరుపబడెను. 7 వ నిందితుని విషయమై జడ్జీలు ఇరువురిలో భేదాభిప్రాయ మేర్పడుటచే ఈ విషయం మూడవ జడ్జికి రిఫరు చేయబడెను.

సింధు ప్రభుత్వపు రెవిన్యూ మంత్రి భాగ్యబహదరు కుట్రోగారు కుట్రదారులలో నొకరని నేరారోపణ మొప్పి నిందితులలో ఒకరిని గుర్తించెను విషయము విచారణ సందర్భంలో ప్రస్తావింపబడెను. ఈ విషయమున న్యాయమూర్తు లిరువురకు భేదాభిప్రాయములు తెలిపిరి.

న్యాయమూర్తులలో జరగను ప్రధాన న్యాయమూర్తి తయబ్జీగారు కుట్రోగారిపై ఎట్టి నేరము రుజువు కాలేదనియు అతడు కుట్రదారులలో ఒకడని నేరారోపణ గావింప సాక్ష్యంలో పట్టి ఆధారం లేదనియు అభిప్రాయం తెలిపిరి.

రెండవ న్యాయమూర్తి తెల్లానిగారు వేరు విధంగ అభిప్రాయపడిరి. కుట్ర పలిపిన వారిలో ముఖ్యుడగు దరేష్ కుట్రోగారి నేరపడనియు, హత్య జరిపినములోను దరేష్ పిలవనంపించి హత్యకు ప్రోత్సహించెననియు, అల్లాబక్షుకు చంపువారికి 5 వేల రూపాయలు బహుమతి ఇవ్వబడునని దరేష్ వారికి చెప్పెననియు, ఇంత మొత్తం బహుమానం ఇచ్చుటకు దరేష్‌కు అర్హతలేదనియు, అల్లాబక్షు కుట్రోగార్లకు పరస్పర విద్వేషము లుండెననియు ఈ కారణములవల్ల మంత్రి కుట్రోగారిపై నేరారోపణ గావింప అధారమున్నదనియు న్యాయమూర్తితానిగారు అభిప్రాయం తెలిపిరి.

### ఆంధ్రగాన రథోత్సవం

ఈమధ్యనే దసరా ఉత్సవములసందర్భమున 25 వ తేదీన సాయంకాలం 6 గంటలకు పరకువాకం హైరోడు నం 83 రు జుపిబరు పిక్చర్సులో వి. నాగయ్యగారి అధ్యక్షతను, ఎల్. కోటేశ్వరరావుగారు ఉపన్యసించెదరు. వి. ఎల్. జానకిరాంగారి వీణ కచేరిజరుగును.

## బట్టల పంపకం స్కీము

### త్వరలో అమలులోకి వస్తుంది

మధ్యవారిని తొలగించే ప్రయత్నం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: బట్టల పంపకమునకై సమగ్రమైన స్కీము తయారు చేయబడుచున్నది. త్వరలోనే అమలులోనికి వచ్చునని తెలియుచున్నది. ఈ స్కీము ననుసరించి భారతదేశము కొన్ని ప్రాంతములుగా విభజింపబడును. తలకు పండ్రెండు గజముల చొప్పున ఒక్కొక్క ప్రాంతమున కెంత బట్ట కావలసియుండునో అంత కోటా ప్రతిప్రాంతమునకు ప్రత్యేకింపబడును. మరల ఈ ప్రాంతములను మినులుప్రాంతములుగాను, తరుగు ప్రాంతములుగాను, విభజించెదరు. ఒక ప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు బట్ట ఎగుమతి నిషేధింపబడును. పంజాబు, ఢిల్లీ రాష్ట్రములలో మాత్రము ఒక్కొక్కని బట్టల రేషను 18 గజములుగా నుండును.

ప్రభుత్వమువారి ప్రయత్నముల మూలకముగా ఈ త్తరోత్తరా మార్పు చేరుచేయువారు లేకుండబోయెదరు. లాభాలు విశేషముగా వచ్చుచుండబట్టియే ఈ మార్పు చేరగాండ్రు కృషిహారము చేయగలుగుచుండిరి. లాభాలు తగ్గింపబడుచుండుటచేత క్రమేపి ఈ మార్పు చేరగాండ్రు లేకుండబోయెదరు. కంట్రోలు ప్రారంభమైనదిలగాయతు బట్టలధర 100 కి 70 వంతులు తగ్గినది. మిల్లుధరలపైన 100 కి 20 వంతుల కంటె యెక్కువ లాభములు పొందరాదు గనుక, ధరల తగ్గుముఖము చూపుచుండుట ఈమార్పు చేరగాండ్రకు చాల నష్టము కలిగించుచున్నది. యుద్ధానంతరము భారతదేశములో నిట్లు జరుగుట తప్పదని విమర్శకులనుచున్నారు. ఉత్పత్తిదారులను వస్త్రపుల నుపయోగించుచూ కొనిని సరాసరి వ్యవహారసంబంధము లుండునట్లుచూచి, తద్వారా ఈపరాన్న భుక్కులను తొలగించుట ప్రస్తుతోద్దేశ్యమైయున్నది. ఈదృష్టితో ఆలోచించనయెడల ఇండియాప్రభుత్వమువారి బట్టలపంపకం స్కీముకు తోడ్పాటు విశేషముగా నుండగలదు.

## ది ఇండియాలో ధోవతుల ఉత్పత్తి

### మిల్లుయజమానుల స్కీములు

బొంబాయి, సెప్టెంబరు 23: చాలకాలము నుండియు బొంబాయి, అహమ్మదాబాదు నుండి విశేషముగా దిగుమతియగుచుండిన సన్న ధోవతుల రకయిలను ఉత్పత్తి చేయుటకు దక్షిణ భారతదేశమునందలి మిల్లుయజమానులు భిన్నరకపు స్కీములు తయారు చేసిరని తెలియుచున్నది. దక్షిణ ఇండియాయందలి మిల్లులు సన్నరకపు లాంగ్‌క్లాత్సును తయారుచేయ నిదివరకే ఆరంభించినవి. కనుక ఈ మిల్లులు బొంబాయి, అహమ్మదాబాదు మిల్లులతో పోటీ చేయుగల మేలురకపు ధోవతులను తయారుచేయ జాలవనుటకు కారణమేమియు కనిపించదు. ముఖ్యంగా రైల్వేలలో యితరపరకుల రవాణాకు న్యాయంగా జాగా ప్రత్యేకింపవలసిన ఈరోజులలో దక్షిణ భారతదేశమునందలి మిల్లులు ఈ ధోవతులను ఉత్పత్తి చేయగలిగి యుండవలెను. (స్వ. వి)

## ధోంమాజిపోలీసుఅధికారిపై మరణదండన అమలు

రోము, సెప్టెంబరు 22: రోం మాజిపోలీసు ప్రధానాధికారిపై విధింపబడిన మరణదండన నేటిదినం మధ్యాహ్నం 2 గంటలకు అమలు జరుపబడెను. కనికరం చూపవలెనని ఇతడు ప్రభుత్వమునకు పంపుకొనిన విజ్ఞప్తి నిరాకరింపబడెను. నిన్నరాత్రి రోంలోని మిత్రమండలి పోలీసు ప్రధానాధికారిని ఎవరో టెలిఫోనులో పిలిచి అతనిని చంపుటకై కుట్ర జరుగుచున్నదని హెచ్చరిక తెలిపెను.

### ఫాసిస్టుల ప్రతీకారం

ఉత్తర ఇటలీలోని ఫాసిస్టు ప్రభుత్వమువారు తమవద్దనున్న జైలులో 10 మందిపై మరణదండన అమలు జరిపిరనియు మరి 80 మందికి యావజ్జీవకారాగ విధింపబడినదనియు ఫాసిస్టురేడియో ద్వారాలి ఒక ప్రకటన గావింపబడినది. రోం మాజీప్రధాన పోలీసు అధికారికరూపోపై విధింపబడిన మరణదండనఅమలు జరుపబడినందులకు ప్రతిక్రియగ ఈ చర్య తీసికోబడినట్లూహింపబడుచున్నది.

## కస్తూరిబా నిధి

### ఆంధ్రవసూళ్లు 3,34,446

మదరాసు, సెప్టెంబరు 24: కస్తూరిబా స్మారకనిధి ఆంధ్రరాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీమతి జి. దుర్గాబాయిగారు ఒక ప్రకటన గావిస్తూ యీ వారం నిశాఖపట్నం జిల్లాలో రూ 47,398 కృష్ణాజిల్లాలో రూ 37,025 వసూలయినవి తెల్పుచున్నారు 23 తేదీ వరకు మొత్తం వసూలు రూ 3,34,446. రూ 5 లక్షలు పూర్తికావలసియున్నది. కనుక 2 అక్టోబరులోగా ఎల్లరు విశేష చందా తివ్వకోరుచున్నారు.

## యల్. ఐ. యం. సభ

### ప్రభుత్వ వైఖరి విమర్శ

జగదీశ్వరన్‌గారి అధ్యక్షోపన్యాసం

చెన్నపట్నం, సెప్టెంబరు 24: రాత్రి యల్. ఐ. యం. సభ అధ్యక్షులు సమావేశం డాక్టర్ టి. టి. జి. జగదీశ్వరన్‌గారి అధ్యక్షతను నే డిచట జరిగింది.

అధ్యక్షులు తమ దీర్ఘోపన్యాసంలో దేశీయవైద్యపాఠశాలాస్థాపన మొదలు నేటివరకూ ప్రభుత్వవిధానమును వివరించుతూ, అధికారులు అదినుంచీ ఈ సంస్థనెడ సవతితల్లి ప్రేమనే చూపుతున్నారని పాడుకరంగా చెప్పి ప్రస్తుతం విద్యార్థులు సమ్మె చేయడానికి గల కారణాలు తెలిపి ప్రభుత్వం పాఠశాలను మూసివేయడం న్యాయం కాదని, వెంటనే తిరిగి ప్రారంభించవలసిందనీ కోరారు. ప్రస్తుత ప్రిన్సిపాల్‌గారి సమర్థతను శంకించి, వారి పరిపాలనా విధానమును విమర్శించిరి. మాజీప్రిన్సిపాల్‌గారి నైపుణ్యాన్ని, సమర్థత, పరిపాలనదక్షతలను కొనియాడిరి

1942 లో జోగనాథాధ్యక్షం మార్పు వెందిందనీ, ఈమార్పు విద్యార్థులకుగాని, పరీక్షాధికారులకుగాని సరిగ్గా తెలియనీ విద్యార్థుల కథినంగా అన్యాయం జరుగుచుండుటయేగాక వారిందు కారణం అని తమ యభిప్రాయమును తెలిపిరి.

"వెనక మనం బెజవాడలో ఫిబ్రవరి మాసంలో సమావేశం అయినప్పుడు విద్యార్థులలో అసంతృప్తి జ్వాలలు బయలుదేరినవి. అప్పుడు సభాప్రతినిధులు కొంద రభ్యర్థనల పెట్టినప్పటికిన్నీ, ఆసమావేశంలో విద్యార్థుల ప్రతినిధివర్గంవారు సమర్పించిన తమ ఇబ్బందుల పత్రం చర్చింపబడి, అందుసంబంధించి సమగ్రమైన విచారణ జరిపి ప్రభుత్వదృష్టిని వాటిపైనుంచి అశరధరమైన చర్య తీసుకోగలందుల కొక ఉపసంఘం నియమింపబడింది. అప్పట్నుంచి సంఘటన అతిత్వరగా జరగుతూవచ్చాయి. పర్యవసానం విద్యార్థుల సమ్మె.

విద్యార్థుల ఇబ్బందులనుగురించి రాష్ట్ర పట్టణ యల్. ఐ. యం. సంఘాల సంయుక్తకమిటీ విచారించి ఈ 12 న ప్రభుత్వమునకు మెమొరాండంను విన్నవించింది ప్రస్తుత ప్రమాదస్థితికి వారందు మూడుకారణాలను సూచించారు. "గడచిన కొద్ది సంవత్సరాలుగా పాఠశాలలో బోధన సంతృప్తికరంగా లేదని విద్యార్థులవాదం. ఈ సంవత్సరాల్లో కొత్తపద్ధతులపై జరిపిన పరీక్షలు; వైద్యవృత్తిలో వాటిప్రతిపత్తి

"ప్రభుత్వం మొదట్నుంచీ ఈ సంస్థ అంటే అంత అనుకూలంగా లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి మద్రాస్ దేశీయ వైద్య పాఠశాలలలో తయారైన వైద్యుల నురించి నివేదికనూ ఇక్కడ పాశ్చాత్య వైద్యంలో రెండేళ్ల ఆరు మాసాలే శిక్షణ ఇస్తానని చెప్పారు. అసలు విషయాలను మధ్యపరచి లేనివి కల్పించి కేంద్రప్రభుత్వానికి నివేదింపజేసింది.

"ప్రధానాంశాలమీద ప్రభుత్వంవద్దకు నడపిన రాయబారాలన్నీ విఫలమైనవి.

"ప్రభుత్వానికి పాఠశాలలలోని పరిస్థితులు తెలియనవడాని కేమీ వీలులేదు కావాలని పరిస్థితుల విషయం కానిచ్చింది. ఈసందర్భంలో డాక్టర్ అరండేల్‌గారు చెప్పినమాటలను పునశ్చరణచేయకతప్పదు. వైద్యసంస్థ లన్నింటిలోకీ ఇది సవతిబిడ్డగా ప్రభుత్వంచే భావింపబడడమే ఈ ప్రమాదస్థితికి కారణం. వైద్యంలో దేశీయమైనది వారికి తెలియదు. అంచేత వారా విషయం ఏమిటట్టి చూడరు. అంచేత వికలబ్బందులు కలిగితీరుతవి. వాటినివారణగాని, తొలగించుటకు సహాయంగాని జరుగదు; ఇవన్నీ ప్రస్తుతస్థితిలో అనివార్యం. పేరుమార్గంలేక నిరాశా నిస్పృహలతో విద్యార్థులు సమ్మెకు కడంగినారు!"

తరువాత అధ్యక్షులు పాఠశాలలోని స్థితిగతుల వివరించి, పాఠశాలను తిరిగి ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులపై తీసుకున్న చర్యను ఉపసంహరించుకోవలసిందని హెచ్చరించారు. అనధికార సభ్యులతో ఒక విచారణకమిటిని నియమించవలసిందని సూచించారు.

## ధాన్యం ధరలు తగ్గినవి—శ్రీవత్సవ

మదరాసు, సెప్టెంబరు 24: గౌ॥ సర్ జె. పి. శ్రీవత్సవగారు నైజాంయిసంఘంలో ఆహారశాఖాసభ్యులు నిన్న యీ పూరువచ్చిరి. మిత్రశాఖాలేఖనులు సందర్శింపగ ఇండియా అంతట ముఖ్యంగా పంజాబులో ధాన్యంధరలు తగ్గిపోయినవని తెలిపిరి. బెంగాలులో సరకు నిలవయుంచినది చెడిపోవుట గూర్చి ప్రస్తావింప, అవాస్తవములు అతిశయోక్తులుగ వచ్చినవనిరి. శ్రీవత్సవగారు సర్ ముత్తయ్యచెట్టిగారి అతిథిగ రెండురోజులుండి తిరువాంకూరుకి పోయినట్లు.

## పశుబలవర్ధని

పశువులకు బలిసింటటంలో ఈ మందుకు సాటి లేనిదేలేదు. పౌను రు. 2-8-0

## అశ్వబలవర్ధని

గుఱ్ఱాలదమ్ములనుపోగొట్టి పుష్టిని కలిగించేది ఈ మందే యని గ్రహించండి.

పౌను రు 3-0-0

## వాతారి

పశువుల సమస్త వాతములకు ఈ వాతారి బాగుగా పనిచేయును. పౌను రు. 2-8-0

సహదేవ పశువైద్య ఫార్మసీ,
పట్టువాడ - తెనాలి, గుంటూరుజిల్లా.

FERRADAGEN

విటమిన్స్ ఎ, బి, సి, డి, లున్నూ, కాల్షియమ్, పొటాషియమ్, మెగ్నీషియమ్ మొదలగు ఔషధలవణములతో చేరి, బలకరమైన మాల్టుకో తయారు చేయబడి, రుచివంతమై, పుష్టినిచ్చు తేనెతో చేర్చబడిన టానిక్ అయి యున్నది.

ఇది నీరసముగాను, బలహీనముగాను ఉన్నవారికి, మిక్కిలి పాలిపోయిన వారందరికి, త్వరలో ఆరోగ్యము కలుగజేయును. పిల్లలకు, పెద్దలకు మిక్కిలి ఉపయోగకరమైనది.

ది ఈస్టరన్ డ్రగ్ కంపెనీ,
మచిలీపట్నము.

"లివరిన్"
పిల్లలకుపులు పిలవాడు

కుష్ఠు, బొల్లివగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

వసంత కుసుమాకరము
మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.
1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్స్" సింథెటిక్ యెమెరీ
"అలిరాక్స్" సరియైన యెమెరీ
తయారుచేయువారు:—E. K. Dickins. Shevaroy Bauxite Mines, Yercaud P.O.
ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాన్పించును, దానితో సమానమయినదిగ పరిగణింపబడెడి. ఇతర యే యెమెరీకన్నను యెమెరీకన్నను మిక్కిలి సేలైనది.
"అలిరాక్స్" ఇండియాగవర్నమెంటు నష్టము డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. నదరు డిపార్టుమెంటులును, ఇండియన్ రైల్వేలును వైమానికశాఖవారికిని నష్టము చేయబడుచున్నది ఇతర వివరములకు:
M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

ప్రజలు కోరు చౌకబేరము
పవ్రి చీట్లు పేకలు
ప్రజలు కోరడమే కాదు... వారికి అవసరంగూడ. వారు తప్పకుండ తీసుకుంటారు. మీరు వాటిని ప్రజలకు అమ్మకపోతే, మరియొకరు అమ్ముతారు. అందువల్ల పవ్రి చీట్ల పేకలను యెందుకు స్టాకులో పెట్టుకొనగూడదు.
గవర్నమెంటు కంట్రోలు ధరలు

| | | |
|---|---|---|
| కింగ్ 1551 బ్రాండు | పేక 1-కి | రు. 2 0 0 |
| సొసైటీ 1441 ,, | ,, ,, | రు. 1 10 0 |
| విండ్సర్ 1661 ,, | ,, ,, | రు. 1 8 0 |
| పీకాక్ 815 ,, | ,, ,, | రు. 1 0 0 |

ఇంకా అనేక యితర రకాలు రకములు.
సోల్ యిండియాకు సోల్ యేజంట్లు:
విజయ కార్పొరేషన్, లక్ష్మీ బిల్డింగు,
సర్ ఫిరోజ్‌షా మెహతారోడ్, బొంబాయి.
లోకల్ యేజంట్లు:
విజయ కార్పొరేషన్,
117, ఆర్మీనియన్ వీధి, ఎ. టి. మదరాసు.
కొచ్చిన్ యేజంట్లు:
ఓరియంటల్ స్టోర్సు,
మట్టంచెరి, కొచ్చిన్.
కోయంబత్తూరు యేజంట్లు:
నేషనల్ కెమికల్ & యు ప్రస్ట్రీస్,
కొచ్చిన్‌హౌస్, కాన్సుస్ట్రీటు, కోయంబత్తూరు.
బెంగుళూరు యేజంట్లు:
ఓవర్‌సీస్ ట్రేడింగ్ కార్పొరేషన్,
83, కబన్ పాలయం, బెంగుళూరు సిటీ.

మారబ్బరు వస్తువులు
రబ్బరు గుడ్డ
వేడినీళ్ల సంచులు
మంచుగడ్డ సంచులు...
గాలి తడగలు
గాలిచుట్టలు, కూషనులు
సర్జికల్ తొడుగులు
వగైరా.




మంచుగడ్డ సంచి. వేడినీళ్ల సంచి.
మా డక్‌బాక్
వాటర్‌ప్రూఫుల మాదిరి
నాణ్యతనందు తిరుగులేనివి.
BENGAL WATERPROOF WORKS (1940) Ltd.
Factory & Head Office:—Panihati, 24 Parganas, Calcutta.
కలకత్తా.....బొంబాయి.
CALCUTTA & BOMBAY.

# ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

పంచదశాధ్యాయము.

తల్లిని పాలరాతి మహావైక్యపు బాయకే క్షత్రియులనూ మాఘపూర్ణిమా శిశిర నోత్సవాలు జాగాడి దుర్గ్వపుండ్రియుల మీద త్యక్తస్పర్శులు తీర్చినట్లుండెను. బుద్ధదేవుని సమాధివలె పెన్నెల లాకాశ మున ఖాంతమీయ వ్యాపించి పైన చేటలూ డెను దూరము దగ్గరయ్యకాని బిజాపురపు పర్వతాగ్రగుర్గ కుడ్యములకు వేసిన పల్ల పెన్నెల కోటముల పల్ల, చల్ల చల్లగా తెల్ల తెల్లగా తాకెను. ఆ సమయమున కాళిందీ బొధోపరిభాగమున పరచిన పల్ల కంబళముపై నలుపురు వ్యక్తులు కూర్చుం డిరి. అందు మువ్వురు స్త్రీలు నాల్గవవాడు కీరపురుషుడదస్తుడు. మూడవస్త్రీ చక్రవర్తి మేనయత్త శాంతిశ్రీ మహాదేవి. ఆమె తిల మీద తెల్లని శిరోజములు తెల్లని పెన్నెల పిల్ల నెన్నెలలు కొయుచున్నట్లుండెను. చక్రవర్తి కాళిందిని చెప్పబోవు కథను శాంతి శ్రీ సాళ్వుని గ్రహించెను. 'శాంతి మూల చక్రవర్తికి సంతానము లేదు. శాత వాహనుల సామ్రాజ్యము శాంతిమూలుని వశమైనందులకు వైర్గికమైన హృదయము మిక్కిలి సంతసించెను. ఆయనకు సంతానము లేనందుకు దుఃఖించెను. అదియొక కన్న. శాతవాహన సామ్రాజ్యము స్తంభకమైనంతనే ధాన్యకటకమున యజ్ఞశ్రీ శాతకర్ణుని కుమారుడు కుమారుడు గోముఖ శాతకర్ణి ఇరువదియేండ్ల వాడు. భృతిపై బ్రదుకుచుండెను. ఆ వంగ సములో సామ్రాజ్యము పోయెనుగాని, సామ్రాజ్యభావన పోలేదు. ఆ ఇరువది యేండ్ల శాతవాహనకు తనకు సామ్రాజ్యము లేదని పట్టలేదు. శాంతిమూలునకు సంతానము లేదని పట్టెను. ఆ వంశపుచేత ఎట్టివో సామ్రాజ్యములేని తమ వంశపరంపర సాధించెందులకని, తా నవివాహితుడుగా చూడవలయునని. అత్మయొక్కటి భావించినట్లు మనస్సు వేరొకటి భావించును. అతనిహృదయము మెంక రాచకన్నియందు తనుల్వడెను. శాతవాహనులు బ్రాహ్మణులు. ఆ రాచకన్నియక్రంత్రి తన కూతురు నా చక్రవర్తిత్వములేని చక్రవర్తి కిచ్చుట కంగీకరించలేదు. ఆమెయు నా శాతవాహనునియందు బద్ధమనస్కయయ్యెను. పరస్పరదర్శన మాత్రమున వారిరువురు పులకిత బ్రహ్మపథముల బోయిరి. రెల్లు పూవుల తుది పుష్పాకులలో చప్పుడులు చేయు వెన్నెలపిల్లలు వారి చిరునవ్వులు చున్నలు సారించిరి. వారి పరస్పరాలోకన, దీర్ఘసూత్రములు సూర్యకిరణములంత దవ్వుండెను. వారి ప్రేమకు విరహదైర్ఘ్యము లేదు. శిర దీర్ఘయామినలు బౌద్ధ సిద్ధాంతమువలె క్షణికములయ్యెను. ఇది సంయోగ సౌఖ్యజన్యము కాదు. విరహ భావనా సౌఖ్యఫలము. వారిరువు కొకరి నొక రెరుగనే రెరుగరు. కన్నులమాత్రమే కలసిన యా యువతీ యువకుల సంయోగ వాంఛ శరీరాతిశాయి కావలయును అత్మ సంబంధి శాశ్వతమును. వారు వియోగ దుఃఖ మనుభవించలేదు. ఇట్లుండగా, శ్రీ శాంతి శ్రీదేవి ఆరాచకూతు తండ్రివద్ద కొక లాయబారము తెచ్చెను. చక్రవర్తికి సంతానము లేదు. క్షత్రియ శిశువు కావలయు. ఆశిశువు నెట్లో యొక్కట్లు రాజా. ఈపురములోనికి తొనిపోదుము. తాము కన్నశిశువు కెదైన నిస్తురా! అని. కన్న బిడ్డ కెవరిస్తారు? ఈమె చెవులిపోయెను. ఈ వార్త యా కుటుంబము లో నొక విచిత్రమైన యాలోచన పుట్టించెను. చక్రవర్తి కాబోవుబిడ్డ క్షత్రియ మార్గ మైనచో సామ్రాజ్య భారవహన శక్తిగలదు కాదు. ఏమి చేయవలయు నేమి చేయవలయునని. అంతి వారికూతు రిట్లనెను. 'గోముఖ శాతకర్ణి చక్రవర్తుల వంశ కలవాడు. అతనికి పుట్టిన సంతానము నట్లు చేయవచ్చునని. ఆ రాచపుత్రికా యిట్లు చెప్పివస్త్రపాలరహిత వాక్యము తల్లితండ్రు లకు కోపము కలిగించెను. తండ్రి కోపించెను. తల్లి యిట్లనెను. 'ఇది సమంజసమే. శ్మశానపు పూర్వ రాజకన్యలు చక్రవర్తు లు కాదగిన సంతానము కొరకు, సామాన్య కోపభావమైన అజ్ఞాపరిత్యాగము చేయుక పోలేదు దివసులు గడువగా తండ్రి యంగీ కరించెను. కాని గోముఖ శాతకర్ణి యంగీ కరించలేదు. తన వంశాంకురమీ రీతిగా చక్రవర్తిత్వమును పొందుట యాయన యే వగించుకొనెను. ఆయన యిట్లు సమాధాన పరుపబడెను. 'కాలము చెడ్డది. అది మరల నీయం కెక్కరాదు. శాతవాహనులు ధారణి మూడువందల యేండ్లు ధర్మరక్షణ సలిపిరి. ఆ రక్షణ మీవలన చిరహితమైనను ధర్మరక్షణ సాగవలయు కదా? శాంతిమూలునకు సంతానము లేనిచో సాగు చున్న ధర్మవాహిని యింకిపోవును. ఆయన ఒక వేళ దత్తపుత్రు నొకని తెచ్చును. వానియందు సామ్రాజ్యభారవహన శక్తియు నుండకపోవచ్చును. ధర్మరక్షా శీలత్వ ముండక పోవచ్చునని. గోముఖ శాత కర్ణి యిట్లనెను. చక్రవర్తిత్వము మాలో నుండిపోయి చాల దినములైనది. ఇప్పటి వా సంతానముకూడ సామ్రాజ్యభావన పహీ నము కాకపోవచ్చును. అనగా కౌదా నెప్పి. కాలమువలన సామ్రాజ్యము నాకికి దూరముగా పోయెనుగాని వాని రక్తము నందలి శక్తి యెచ్చటకు పోవునని యొప్పి నిరి. అప్పటివరకు గోముఖునకు తెన్నా రాచకూతురువలన సంతానము కల్గినా మని చెప్పరురని యత్తవడకొనలేదు. ఈ బంధువులలో నొక బాలిక నిచ్చి వివాహము చేయుదురని మాత్రమే యూహించెను. ఆ రాచకూతురి తండ్రిపోయి గోముఖునితో నిట్లు చెప్పెను. చక్రవర్తీ! మీరు శాంతియాలని సంతతి సాంతత్యము కలిగించుట కంగీకరించి నందులకు మీకు కృతజ్ఞుడను. కాని, మీరు బ్రాహ్మణులు, ఇక్ష్వాకులది క్షత్రియ సామ్రాజ్యము. అందుచేత క్షత్రియస్త్రీయందే తమరికి కలిగిన సంతానము శాంతిమూలునకు చెందవలయును. క్షత్రియ రాజకుమారు లేమియు నీయా వైముఖ్యమువలన నేమి బిరీత శిశువు జనించునో. చక్రవర్తుల రక్తము నీ నాడులలో ప్రవహించుచున్నది. అందు చేత పుట్టెడు బిడ్డ చక్రవర్తి కాకతప్పదు గాని నీ యీ వైముఖ్యమువలన వాడు సన్యాసి యగునేమో. నా యీ సంతాన భిక్షాభిలాషచేత వాడు భిక్షువగు నేమో అని. అప్పుడు చక్రవర్తి యిట్లనెను. అది కాదమ్మా మన సంయోగము ధర్మమైనది కాదు, అధర్మమైనది కాదు, ధర్మాధర్మములు కాని యొక విచిత్ర ధర్మ పరిపోషకమైన బుద్ధితో నా శిశువు జనించునకు కొందును. నిజముగా మనము చేయునది జారత్వము ఇది తల్లిదండ్రుల యనీకారముతో చేయుచుంటిమి తనతండ్రి ఎవరో తెలియని సంతానము, తనతల్లి రహస్యముగా కన్న సంతానము ఎన్ని పోకిళ్ళయిన పోవును. సర్వధర్మ విచ్ఛేదకారి యగును. సంప్రదాయ నిర్మూలన హేతువగును. తల్లిదండ్రుల రహస్య కామమంతయు వారియందొక విచిత్రమైన మనో వ్యాకులత్వ మేర్పరచి, ఆ వ్యాకులత ఎవరిమీదనో, ఎందులో తీర్చవానిపగగా పరిణమించును. అత్తనివలన లోక మెంతయైనను విక్షోభము పొందును. ఇట్టి సంతానమును మన లోకమునకేల నీయవలయును? ఈ మాట లక్ష్యా రాచకూతు రెంత దిగులు పడెనో ఎవరు చెప్పగలరు? కాని శాంతి శ్రీదేవికి వాగ్దానమైనది. ఆమె యింతటి రహస్య గోపన మెట్లు చేయునో యనియు యూహ్చి ర్యకరముగా నుండెను. ఆ యూహ్చర్యములో నా దంపతులు తమ భాగుతే మరచిపోవుచు వచ్చిరి.

అంత శాంతిశ్రీ యిట్లనెను. అప్పటికి నాయన్నగారికి వార్తయు పొడమాపుచుండెను. మాధరీదేవియు యౌవనము గడచిన స్త్రీ. ఆ రాచకూతురు తల్లిదండ్రులకు పట్టిన భయము మీ మాపను పట్టెను. నా యాగ్రహమున చక్రవర్తికి తెలియనట్లే నంగీకరింపకు. అపన్నాగమంతయు నేనే పన్నితిని. నాకిద్దరే సాయపడిరి. మాధరీదేవియు నా పరివారాంక యొకతెయు. మాధరీదేవి శాపుడమునకు వచ్చినప్పటినుండియు నా యందు మిక్కిలి గౌరవము కలది. ఆ మిక్కిలి నాయందెంత విశ్వాసమగా, నేను తలచిన పని, చేసినపని సర్వథా నిశ్శ్రేయసములని. నా రాజనీతి వైశిష్ట్యము జూచి వేకము, ఆమెను నాయెడల భక్తురాలుగా చేసెను. ఆమె మా యన్నగారియందు పరమభక్తురాలు-మనసా, వాచా, కర్మణా. ఆమె యాయనను సెప్పుడు ప్రశంసించదేరు. ఈయొక్క విషయములో ప్రతారణము జరిగెను. దీనివలన నేదైన పాపమున్నచో నా పాపమంతయు నేను తీసుకొందునని యామెను తలసి పద్దతి నిలచుండబెట్టి సమాధి బృందముగ ప్రదక్షిణయుచేసి ప్రమాణము చేసితిని. తదనంతరము చక్రవర్తికి పుడుపడంతానము కలుగదని శాస్త్రాంతి కులచేత పదే పదే చెప్పించితిని. చక్రవర్తికి చివర చివరకు విశ్వాసము కలిగెను ఇంతలో ధాన్యకటకమునుండి యా రాచకూతురు గర్భవతియని వార్త వచ్చెను. నాటినుండి నేనాడిన దొకనాటకమా? మాధరీదేవికి సీమంతోత్సవము చేయించితిని. పట్టణమంతయు పండ్లగంపలు-పంచిపెట్టించితిని. మూడు నెలలు దాటిన తరువాత చక్రవర్తి మాధరీదేవిని చూడరాదంటిని సామ్రాజ్యమునకు వారసుడు పుట్టునని చక్రవర్తినాయొద్దికి పిల్చితినని పడెను. ఇది యిట్లుండగా రాజ్యములో నెట్లు పుట్టెనో యొక కింవదంతి పుట్టెను. మాధరీదేవికి గర్భము లేదు, గిర్భములేదు, ఇది యొక నాటకమాడుచున్నారని. అట్టివదంతి పుట్టినచోటు నెల్ల కలుపేరించితిని. ఆరు నెలలు గడచునరకు జాతకప్రాదుర్భావ తోకకు వచ్చెను అది కన్నర్తువు. నా చెల్లెనాన శుభయుచునే యుండెను. సాయంకాలమునకు శిశూదయము జరుగునని జరిగిన తరువాత పదిగడియలలో పుత్రసంతానమైనచో పదవమీద తెచ్చి యందిస్తుమనియు, వార్తవచ్చెను. ధీవంతుడు నా ప్రయత్నముల కనుకూలించెను. జేసిన చిరకేగాని తీసిన చిరుకేలేదు. రాత్రి రెండు ఘడియలు దాటిన తరువాత కొంచెము తెరపి యిచ్చెను. అంతఃపురములో చేన్నిట్లు, గంగాళములు నాయదుపులో నున్న యొక మంత్రసానిని, సర్వము సిద్ధముగా నుంచితిని. ప్రతిపదము మగశిశువు కలుగలేదేమో యన్నభయము. ఆ రాత్రి తమందు వాక్కుల బంగరు సంచులో బంధించితినో భగవంతుడు కరుక. చివర కన్నియు సరిగా నడచెను. నే నొక బుద్ధి హీనురాలను. ఆ రాచకూతురు ధనమును కాశించి తన శిశువు నిచ్చుచున్న దనుతలచితిని. ఈ నలుబడియేండ్లు నా కావిషయమున యథార్థజ్ఞానము కలుగలేదు. ఈ నాడు బోధశ్రీ చెప్పిన మాటలవలన తెలిసినది. ఆహా! ఆ దంపతులు మనుష్యులారా దేవతలా! వారి ధర్మచింతన ఎట్టిది? సనాతన ధర్మ రక్షాధురంధ యెటిది? మగ శిశువు ప్రాప్తించెనన్న సంతోషములోనే నామె కొసగవలెనని తీసికొనిపోయిన ధనమే యొసగలేదు. నాకు జ్ఞాపకమువచ్చి యూచితిని. అప్పటికప్పుడే యామె తన పుత్రికపదవలలో పోయి కూర్చుండెను.

కాళింది మరల యిట్లనెను. గోముఖ శాతకర్ణికి వీరపురుషుడని నామాంతరము. అందుచేత నీతల్లి వీరపురుషు డస్తుడని పేరు పెట్టెను.

శాంతిశ్రీ యిట్లనెను 'అవును నీపేరు నీకన్నతల్లి పెట్టినదే. ఇంటికివచ్చి చూడుటకదా నీ పాత్రిల్లలో నొక తాటియాకు మీద నెఱ్ఱని యక్షరములతో వీరపురుషు డస్తుడని వ్రాయబడియుండెను.

కాళింది యిట్లనెను. ఈ నామకరణము గోముఖశాతకర్ణియే చేసెను. ఆయన తన వక్షస్థలమును కత్తితోగీరి యా నెత్తురుతో నొక సన్నని ఖుంచెపుచ్చుకొని యాతాటి యాకు మీద వ్రాసెను. అంతకరకు వీరపురుషునకు లేని మమకారమా నిమిషమున వేయి మడుంగులై కలిగెను. తనకొడుకును తా ను వదలనన్నెను. మీ సామ్రాజ్యపేమైతే నాకేమి? ఈ శిశువు నాకొడుకు. నాకు తెలియక అక్కర్లేదను కొన్న సంతానము యిది యాంధ్ర విష్ణువు తేజము. ఈ తేజమును నా వంశములో నుండి వెలికిపోనీయనని అప్పుడే బోరు కొంచిన యా శిశువును వదలలేదు. ఆ రాజకూతురును, ఆమె తల్లితండ్రులును పదేపదేనవదనులై ప్రార్థించిరి. ఆ శిశువు తల్లి చివరకు మెత్తని బలవంతముచేసి తన్ను వివాహము చేసికొందునని వాగ్దానమిచ్చి బ్రతిమాలి లాగుకొనెను. వీరపురుషుడు నిజముగా నా రాచకన్నె తన్ను వివాహమాడునని కొనెను. ఆమెయు తల్లితండ్రుల నొప్పించవచ్చు ననుకొనెను. కాని యా తల్లితండ్రు లంగీకరించుటకు మిగుల ప్రయాసమయ్యెను. రెండేండ్లు గడచెను వారంగీకరించిన తరువాత వీరపురుషుడు తాను పెండ్లిచేసికొనన నెను.

ఆయన నివారికి చుటచేత నామె తలిదండ్రులకు కోపమువచ్చెను. ఆ వివాహము జరుగునో జరుగదో తేలుటకు పదునారేండ్లు పట్టెను. అప్పటికి గోముఖ శాతకర్ణి గిరియై వెడలిపోయెను. ఎచ్చటికి పోయెనో ఎవ్వరికిని తెలియదు ఆ రాచకూతురు నాటికి ముప్పదియేండ్లు దాటిన యువతి భర్త జేరాంతరముగా తా నేమి చేయును. బౌద్ధసన్యాసినివలె వేషము వేసుకొనెను శాంతి శ్రీతో ప్రతిసంవత్సరము వచ్చి తన బిడ్డను చూచిపోవునన్న యామె దివంగతురు పదునెనిమిదేండ్లు వచ్చి. శాంతి మూలచక్రవర్తియు, మాధరీదేవియు చనిపోయిన పదియూనవ దినమున తెలి పోయినదని దుఃఖించుచున్న వీరపురుషుడస్తునకు చెప్పకూడదు. బ్రతికియే యున్నానని చెప్పుమనుచు వెళ్లిపోయి చూచెను. ఆ మాతృదుఃఖపరిపుష్కి తాన్యుని, తన కన్నకొడుకును చూచి యామె యేమనుకొనెనో! అతని చచ్చిపోయిన తల్లి మరల నేల బ్రదుకవలయు ననియే వెడలిపోయెను. ఆ కల్కికి ఆబిడ్డబిగాది మనుకొనెట్టికో! ఆమె తానతనబిడ్డ బౌద్ధుడని బౌద్ధురాలయ్యెను. తనబిడ్డ బౌద్ధుడైనందుల కామె యెంత దుఃఖించెనో తెలియదు. తానేమో ధర్మరక్షకై యంతచేసెను. తనకొడుకు తనయూహించిన ధర్మమునకు వ్యతిరేకముగా నడచెను. తా నేమి చేయకలదు. తాన తని తల్లినని చెప్పికొనుట కౌస్కారము లేదు. తనకు తన బిడ్డను బ్రదుకుని పిలచుకొను యోగ్యతలేదు. యామె మనస్సున కొక విచారము పుట్టెను వీరపురుషునకు తన కుమారుడిట్లయ్యెనని విన్నచో నేమనును. తానే తనచేతులార చెంచుకొన్నచో నట్లు కానిచ్చునా. ఆ రాచకూతురు మనస్సులో గోముఖశాతకర్ణికి తనవలన జరిగిన మహాపకారము శల్యమువలె బాధింపజొచ్చెను. ఆమె చిన్నప్పటినుండియు పండితులైన నుడవులయొద్ద వేదమతమునంతయు నెరిగినది. ఆ కొడుకుపెరుట బౌద్ధమతాచార్యులతో వాదించి చారిమతము తన కొడుకుచేత కాదంపించవలయునని యామెపొందిన యాశయ మితిలేదు. ఆమెకు తన కొడుకు యందొక విశ్వాసము. అతని రక్తములో శుద్ధమైన బ్రాహ్మణమతాభిమానము కల గుణములన్నవి వాదించినచో నతని ప్రకృతి సహజముగా నీవాదన కభిముఖమగును బ్రాహ్మణుడు కానివానికి బ్రాహ్మణమతములోని మర్మము లెట్లు తెలియును? జన్మచేత బానిసుండభిమానము లేనివాని కట్లు రుచించును? ఆమెకములో పుట్టినవాని కా మతసిద్ధాంతములు సమంజసములు పరమ యథార్థములుగా కనిపించును. ఒకవిషయము సిద్ధాంతముగా, యథార్థ్యముగా భాసించుటకు మనుష్యారక్తము దాని పెంపకము, దాని పరిచయము మూలము హేతువులు. దీనిలో పూర్వపూర్వము బలీయము. అందుచేత నామెకు తనకొడుకు తనవాదము నంగీకరించునని ప్రబలవిశ్వాసము. కాని యామె తనకొడుకు నొక్కనే మార్చుకొనగలదు కాని రాజ్యమునలియు మార్చలేదుకదా. గోముఖశాతకర్ణి యేమనెనో! నాకు సామ్రాజ్యము పోయిన దనెను. ఆయన యనగా నెవరు? వేద ధర్మము, ఆ వేదధర్మములకు సామ్రాజ్యము పోయినది. కాని యా వీరపురుషుని శరీరములోగల రక్తమునందు వేదధర్మ నెట్టు నశించినది? అందుచేత, ఆయన ప్రేమ నుండి పుట్టిన ప్రేమ వీరపురుషమదస్తుని రక్తములో వేదధర్మము నశించదు. ఇది యామె విశ్వాసము. ఆమె తన కడుపు నుండి పుట్టిన బిడ్డయొక్క వేదధర్మ పునరుద్ధారణకొరకు మాత్రము బ్రతికియుండి తన కన్నతల్లితనముయొక్క భాగము మేర చుంబిచేసెను. వీరపురుషమదస్తుడు శాంతి మూలమహారాజు కొడుకు. మాధరీదేవికొడుకు. శరీరముచేత సామ్రాజ్యము చేత వారికుమారులు. ధర్మముచేత గోముఖ శాతకర్ణి కుమారుడు. శరీరముచేత గోముఖ శాతకర్ణి కుమారుడు. ధర్మముచేత శాంతిమూల మహారాజుకుమారుడు శరీర దృష్ట్యా మాధరీదేవికొడుకు. ధర్మదృష్ట్యా ఆ రాచకూతురు కొడుకు కాదోయి తండ్రిశరీరముచేత ఆరాచకూతురుకొడుకు. ధర్మముచేత మాధరీదేవికొడుకు అట్టునిటు ధర్మము చెడలేదు. ధర్మముచేత నలని మా లోపితిలు నిరువంకలచెడలేదు శరీరముల చేత వారలు చనిపోయిరి ఆ రాచకూతురు తనకుమారున కొంతచేయవలయు ననుకొన్నదో యంతయు చేసినది. బౌద్ధాచార్యులతో కొడుకు వెడుట వాదించినది. అతని వారను పరాస్తుగుచేసినది. కొడుకును వేదధర్మమందు రక్షించినది. వీరపురుషుని ఋణము తీర్చినది. సమయమువచ్చిన కొంచెము దోషమును తొలగించినది. నీవు క్షత్రియ స్త్రీకిని బ్రాహ్మణునకును జన్మించి నావు నిది నీదజన్మము కాదు నీభార్య భట్టి దేవిజన్మకన్న నీజన్మ యుత్తమమైనది. నీకు సందేహము తీరినదా? అనెను. అంత భట్టి దేవియిట్లు సంబోధించెను. 'అత్తా' అని. కాళింది తనముక్కుపై వ్రేలుంచుకొనెను. కాళింది గ్రుక్కతిన్నకొనియిట్లనెను. ఎల్లి, సందేహ మెవరికి? ఆయనకు లేదు. నాకు లేదు. నాకున్నదని యాయన యనకొను చుండెడివాడు. ఇదియంతయు నొక కపటనాటకముగా జరిగెను మహాపురుషుడైన వీరపురుషుడు ఏతావజ్జన్మ పరాణమును చెప్పనే చెప్పెను గదా. అట్లే జరిగినది. బాపులబండు పెద్దలా డయ్యెను. రేపటికి పట్టాభిషేకము జరుగును. అతని వేదధర్మముపు గూర్చి నీకేమి? నాకేమి? అతడు బౌద్ధుడై పుట్టెను. బౌద్ధుడై పెరిగెను; వీరపురుషమదస్తు డిట్లనెను: నిజమే అతడు బౌద్ధుడై పుట్టెను, బౌద్ధుడై పెరిగెను. నాకేమి నీకేమి భట్టీ! అరిసిక్తి రేపే పట్టాభిషేకము చేసి నాదారిని నేను పోయెదను. ఎచ్చటికి పోదునో ఎవరికి తెలియును? బౌద్ధబిక్షువును బ్రాహ్మణ సన్యాసి నగుదును. నీవు అ—కాయు కాళిందీని సాగునున నీ జీవితము పెళ్లబుచ్చుము. శాంతిమూల మాధరీదేవులు తేని కాశాంతిస్థలములో మనకేమి పని?

నమస్తే.

ఫ్లోరీస్నో వాడి మీ ముఖసౌందర్యమునకు గట్టి పునాది వేయుడు. ఎడతెగకుండా పుండేదాని చల్లదనం మీకు హాయిదనము గూర్చి ముఖమును శుభ్రముగాను అందముగాను నుంచును మీ ముఖము మృదువుగా నుండును. ఇది వెంటనే చర్మములో కలిసిపోవు ఆదర్శనీయమైన పౌడరు ఫ్లోరీ.

ఫ్లోరీస్నో వాడిచే ఫ్లోరి ముఖము పౌడరునుగూడ వాడ బుద్ధిపుట్టును.

ఇదిగ ఫ్లోరి బోట్టు క్రీం గూడ వలదు. అది చల్లదనమును, గూర్చి మనస్సును ఉల్లాసపరచును.

ప్రతి చోట దొరకును.

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములో మూలికల పేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.




లక్షలకొలది ప్రజలు - ప్రపంచములో నాలుగుమూలల, తమ నిత్యక్షౌరము యొక్క సౌలభ్యానికి, పోడిమికి గిలెట్టు మీద ఆధారపడివుంటారు. ఉత్పత్తి యింకా పరిమితంగావున్నది. కాని బ్లూగిలెట్ గాని గిలెట్ "స్టాండర్డు" బ్లేడ్లుగాని గొప్పనాణ్యతనముగల బ్లేడ్లు.

బ్లూ గిలెట్ బ్లేడులు . . . 5 బ్లేడ్ల ప్యాకెట్ రు. 1/-
గిలెట్ "స్టాండర్డు" . . . 12 బ్లేడ్ల ప్యాకెట్ రు. 1-8.

8-9-44 నుండి రేట్లు తగ్గించబడినవి.

మంచి కాంతి: శ్రేష్ఠమైన రకం!! చౌక రేట్లు!!!

ఇండియన్ "స్టార్" డైమండ్లు (రిజిష్టర్డు)

| | పైజు | | రేట్లు |
|---|---|---|---|
| నెం 1 | పైజు | 100 బాక్సు | 30 0 0 |
| నెం 2 | .. | 100 .. | 26 0 0 |
| నెం 3 | .. | 100 .. | 21 0 0 |
| 4 అండ్ 5 | .. | 100 .. | 18 0 0 |
| 6 అండ్ 7 | .. | 100 .. | 17 0 0 |
| 8-9 అండ్ 10 | .. | 100 .. | 16 0 0 |
| 11 to 20 | .. | 100 .. | 15 0 0 |

ఒకసారి ఆర్డరుచేసి నమూనాలు తెలిసికొనుడు.

బోకు, చిల్లర వర్తకులకు, బంగారు నగల పనివారికిమంచి తగ్గింపు.

దొరుకు చోట్లలో ప్రధానవారు:- ఎస్. జే. సుబ్రహ్మణ్య శెట్టి, జనరల్ మర్చంట్, బిగ్ బజార్ స్ట్రీట్, అనంతపురము.

స్వస్తికా బ్రాండ్ బండ్లటైరులు

టోంగా రబ్బరు

ఖడ్గ మృగచర్మమంత గట్టిగా వుండి, టెన్నిస్ బాలంత లేలికగా నుండును.

వాటితో మీ టోంగా మెత్తగా నడచును.

అవి చాలకాలంగా సౌఖ్యంగా పనిచేయును. ఖరీదు చౌక.

మీ టోంగా బండికి యీ బ్రాండ్ టైరును అమర్చుకొనుడు.

గరుకుసేలమీదను, మెత్తని సేలమీదను సమంగా నడచును.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధీనగర్, బెంగుళూరు సిటీ.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే సుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలసినంటే నేడే వచ్చ కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభముపుంటుంది? యాత్రాయాలు ఎట్లా కొరకుకలిగి, దినవృత్తి ఎప్పుడుకొరుకుతుంది, పెళ్లిళ్లలో అభివృద్ధి, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలలో సాఫల్యతా, పెండ్లిళ్లు, భూమిలేక ఆస్తిపరులని సుఖము, ఎవరితో వైవాహిక సంబంధమూ, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అవకాశంగా వైనా ధన ప్రాప్తి కలుగవలెన విషయాలను మీ కార్డు చేరినదీ లగాయితూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లే వాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలము వ్రాసి కేవలం ఒక్కరూపాయి పోస్టులకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోవడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందులకు వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షించవలసినదే. మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివారమైందీనీ! ఇది తప్పనిసరిగా అనుభవిస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

కొమిస్టులందరివద్ద దొరుకును.
ఆంధ్రదేశమునకు ఏజంట్లు:
సీతారామాంజనేయ జనరల్ యేజన్సీస్, బెజవాడ.

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

పిన్ రు. 2-7-0. పో. బా. 543, బొంబాయి.
ఏజంట్లు:
సౌత్ యిండియా ఏజన్సీస్,
117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మధుమేహము (Diabetes,
మధుమేహము, అతిమూత్రము, మూత్రపుమంటకు, మంట, నుస్సనుట్టము, పొడవగ్గు, శక్తిహీనత మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు. మా
శతపుట కృష్ణాభ్రక భస్మం
శ్రేష్ఠమని కొనియాడబడుచున్నది. గర్భిణులు, బాలవృద్ధులు, అనుపానము, పథ్యము మందుపై తెలుపబడును. 20 దినములకు 1 తులం రూ 4/-
చరకాశ్రమము
92, పట్నంబజారు, గుంటూరు.
ఏజంట్లు: —
పార్వతీపురం (వి.జి.డా): కా. వి. ఉ. ఉపదేశులు గారు. పెనుగంచిపాడు: విజయ మెడికల్ స్టోర్సు.




NEELAMBAR KESHABLAL
RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్
రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.
సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.
మద్రాసు బ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8. గోడౌన్ వీధి. జి. టి., మద్రాసు.
225, Harrison Rd, Calcutta.
Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

ఇండియన్ బ్యాంక్ లి.



(స్థాపితము: 1907)
దక్షిణయిండియాలో ప్రసిద్ధమైన బ్యాంకు
జారీ చేసి, చందా వేయబడిన

| | | |
|---|---|---|
| మూలధనము | రు. | 60,00,000 |
| చెల్లించిన మూలధనము | రు. | 33,32,951 |
| రిజర్వుధనము | రు. | 32,00,000 |
| డిపాజిట్లు | రు. | 9,48,49,465 |

ఎస్. గోపాలఅయ్యర్, కార్యదర్శి.
హెడ్ ఆఫీసు: మదరాసు.
బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను బ్రాంచీలు కలవు.
NPB


## 'అనంతపురం జిల్లా బోర్డు

### పరిశీలకులు రిమార్కులు

అనంతపురం, సెప్టెంబరు 22: 943 44 లో జిల్లాబోర్డు పరిపాలన మొత్తమును బాగున్నదనియే చెప్పవచ్చునని జిల్లా కలెక్టరు గారు తమ రిపోర్టులో తెలియజేసిరి.

మైసూరువంటి విద్యుచ్ఛక్తిని పరిశ్రమాభివృద్ధికై తెప్పించి యీయవలెనని కోరుతూ నిన్న జిల్లాబోర్డు సమావేశంలో తీర్మానించారు. ఇరువురు శ్రీ పి. లక్ష్మయ్య గారధ్యక్షతనహించిరి. కేవల విద్యానికేతనానికి 800 రూపాయలు, గాంధీ హరిజనహాస్టలుకు 200 రూపాయలు విరాళములు శాంక్షనైనవి. ఆర్థికపరిస్థితి చక్కబడిన తర్వాత తాడిపత్రి హైస్కూలుకు విరాళము సంగతి యాలించు దనునని నిర్ణయించబడినది.

## సంధ్యాలలో 144వ సెక్షను

సంధ్యాల, సెప్టెంబరు 23: ఇవాటి ఒక మనీదు ఎదుటనుండి నాయీబ్రాహ్మణులతో వుత్సవారులు కెళ్లుటనుచూచి హిందూ ముస్లిములకు వైమనస్యములున్నందున ఈ నెల 27 వ తేదీ సాయింత్రమున దీయబడు దసరా వుత్సవముల సందర్భమున ముస్లిము లెవ్వరును గుంపులుగా గూడి ధీరుమాలు వీధియందు దిరుగరాదనియు, ఆటలేనుగాని ఆయుధములనుగాని చేతనుంచుకొని దిరుగరాదని యీ స్థానిక స్పెషలు డిప్యూటీ మేజస్ట్రీటు అను శ్రీయుత యం. పకీరుసాహెబుగారు సెక్షను 144 క్రింద వుత్తర్వు జేసియున్నారు.

దసరా వేడుకల సందర్భమున యీ పురమందెరరును ముందుగా పోలీసు అధికారులనుండి అనుమతి గానక వేషములుగాని, వుత్సవములుగాని బయటకు దీయరాదని స్థానిక డిప్యూటి పోలీసు సూపరింటెండెంటు అను శ్రీ ఎ. సుబ్రాయుడుగారు ఇండియన్ పోలీసు ఆక్టు ననుసరించి వుత్తర్వుల ప్రకటించియున్నారు.

పైతీరుగానే యీ తాలూకాలోని బడి ఆత్మకూరు గ్రామమునకు వుత్తర్వులు అమలుపరచబడినవి.

## 9 మంది విషాదమరణం

### కుక్కగొడుగుకూరతిన్న ఫలితం

ఉదకమండలం, సెప్టెంబరు 23: నీలగిరి ప్రాంతానికి చెందిన కడవాక్ రోమంలో కుక్కగొడుగుతిని విషమెక్కి ఒక కుటుంబానికి చెందినవారు 9 మంది మరణించారు కుటుంబం మొత్తంలో ఒక ముసలమ్మ బతకనిడ్డమాత్రం బతివున్నారు. వీరు తిన్న కుక్కగొడుగు మాసలారసాయనిక పరీక్షకై పంపబడింది.

### చెన్నపురి ఆంధ్రమహిళాసభ

మదరాసు, సెప్టెంబరు 24: ఆంధ్రమహిళాసభవారి దసరా ఉత్సవములు నిన్నటి రోజున శ్రీ పిఠాపురం మహారాజావారి చేతచేరీరోడు యందైనటువంటి ఆర్టిస్టు పంచిర మున దు కడు వైభవముగ ప్రారంభించబడెను. మహారాజావారు రుపన్యసించుచు ఆంధ్రపురంధ్రులు యీపూర యిట్టిస్థాలు స్థాపించి యు, అందు అనేకవిధములగు విద్యలు నేర్చుచును మంచిసేవ చేయుచున్నారని ప్రశంసించి, ముఖ్యంగా దుర్గాబాయిగారిని అభినందించిరి. స్త్రీలు విద్యావతులయి దేశసేవకు, భక్తి ఆదరచుకొని దేశారాధన చేయుటకలదని కోరుచున్నాననిరి తరువాత మహిళా విద్యాలయ యువతులు అనార్కలి అను తెలుగు నాటకమును కడురమ్యముగ ప్రదర్శించిరి. పథకు పెక్కండ్రు ఆంధ్రప్రముఖులు వచ్చియుండిరి.

### ప్రదర్శనము

ఈ ఉత్సవం సందర్భమున ప్రదర్శన మొకటి యేర్పాటుచేయబడెను. అందు ప్రభుత్వవ్యవసాయ పరిశ్రమల శాఖలవారు పొగాని కాయగూరలు కాపిచుట, మాల్టు తయారుచేయుట, పబ్బులు, చేతి కాగితం, కుండపస్తువులు తయారుచేయుట ప్రదర్శించుచున్నారు. టెక్నికల్ స్కూలువారి మనిషోని తెల్లలు పాత్రలు ప్రదర్శింపబడినవి. ఇద్దరుశాస్త్రులు గలవు. విద్యార్థులు తయారుచేసిన అల్లికపట్టుపనులు చిత్రపటములుగూడ ప్రదర్శింపబడినవి. మిర్జాపురం రాజుగారి కుమార్తె చిత్రించిన పటములు పెక్కుగలవు.

### 10 లక్షల ఎకరాల సాగు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: పదిలక్షల ఎకరాల బంజరుభూమిని సాగుచేయించటానికి ప్రభుత్వవారు నిశ్చయించారనీ అందుకని రూ. 60 లక్షల గ్రాంటూ రూ. 8 లక్షల ఋణమూ మంజూరు చేశారనీ తెలుస్తోంది. అదిగాక రూ 18½ లక్షలు ప్రతినిధిక్రింద కొత్తపెర్చుట తవ్వటం మరమ్మతు చేయించటానికి నూతులు తవ్వించటానికి మంజూరు చేయబడింది.

## మునిసిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూటు

### పర్కుపాపు ట్రాంసుఫరు గురించి ప్రశ్న

(స్వకీయ విలేఖరి)

బందరు, సెప్టెంబరు 19: ఆంధ్రజాతీయ కళాశాలనుండి స్థానిక మునిసిపాలిటీ టెక్నికల్ ఇన్‌స్టిట్యూటును, దానికి సంబంధించిన వర్కుపాపును అద్దకు తీసుకొనవలసి ప్రభుత్వమువారు యీ నిషేధములని ఉత్తర్వు నిచ్చిరనియు, ఇన్‌స్టిట్యూటును ఈ సేవగి సెలవులు తర్వాత తెరవలేదనియు, వర్కుపాపును శ్రీ వల్లభనేని బాపయ్యగారికి పాలియూనా రూ. 12000/-ల అద్దకు నిచ్చినట్లును పాఠకులు ఈ పత్రికద్వారా వినియున్నారు.

వర్కుపాపు శ్రీ రాష్ట్రీయ రక్షణ వచ్చును. మునిసిపాలిటీల ఆధ్వర్యమందు సంబంధించిన స్టాట్యూటు రూల్సు 3, 5, 7 లక్రింద అనగా జి. ఓ. 4039/17-10-39, 2849/10-8-40 ప్రకారము మునిసిపాలిటీకి చెందినగాని, లేక యితరవిధముగా సంక్రమించిన స్థిరాస్తిని మునిసిపాలిటీ ఇతరులకు ట్రాంసుఫరు చేయుటకుగాని, అద్దెకిచ్చుటకుగాని ప్రభుత్వము అనుమతిపొందవలసియున్నది. అట్టి అనుమతి యింతవరకు పొందలేదు. 20-5-44 తేదీన శ్రీ బాపయ్యగారికి వర్కుపాపు స్వాధీనము చేసినప్పటికి, యింతవరకు అద్దెకంట్రాక్టు శ్రీ బాపయ్యగారు వ్రాయనూలేదు, మునిసిపల్ కౌన్సిల్ వారు అగ్రిమెంటును ఆమోదించనూలేదు మునిసిపాలిటీవారు కళాశాలవారికి వ్రాసియిచ్చిన అగ్రిమెంటు ప్రకారము ఇన్‌స్టిట్యూటును నడుపుటకు పాలియూనారూ 100/-ల అద్దెకు నిచ్చియుండగా ప్రభుత్వ ఆజ్ఞల ప్రకారము ఇన్‌స్టిట్యూటును మూసివేశారుగాన, ఇన్‌స్టిట్యూటును తమకు తిరిగి ఒప్పగింతచేయాలనియు, అగ్రిమెంటు ప్రకారము వర్కుపాపు మునిసిపాలిటీ అద్దెకిచ్చుట కెల్ల నేడనియు మునిసిపాలిటీకి వ్రాసి ఇన్‌స్టిట్యూటును గత ఆగస్టుమాసము ఆఖరులోగా స్వాధీనము చేయాలని మునిసిపాలిటీని కళాశాలవారు కోరిరి. కాని యింతవరకు మునిసిపాలిటీ జవాబివ్వక 16-9-44 తేదీ జరిగిన కౌన్సిలు మీటింగులో కళాశాలవారి ప్రపోజలు విషయమై లీగలుసలహా పొందాలని తీర్మానించెను.

పై పరిస్థితులలో శ్రీకృష్ణాజిల్లా కలెక్టరుగారు మొదటిపేరాలో తెల్పిన జి. ఓల ప్రకారము స్థిరాస్తి (వర్కుపాపు) ని అద్దెకిచ్చుటకు ముందుగ ప్రభుత్వపు పర్మిషన్ ఎదురు పొందలేదో, ఏ పరిస్థితులల్లో వర్కుపాపును ఇంకొకరికి అద్దెకిచ్చిరో తెలుపవలె నని మునిసిపాలిటీని కోరిరని తెలియుచున్నది ఇన్‌స్టిట్యూటును మూసివేయుటచే మెకానికల్ ఇంజనీరింగు, ఆర్టిజాన్ కోర్సుల విద్యార్థులు తమ కోర్సుల పూర్తిచేయలేకపోయిరి.

## నూలుధరల పెంపకంకూడదు

### వ్రగడ కోటయ్యగారి ప్రకటన

నిడుదవోలు, సెప్టెంబరు 21: నూలు ధరలను పెంచుటకు నిశ్చయించిన కంట్రోల్ బోర్డువారి నిర్ణయం చేనేతవృత్తికి అమితహానికరమనీ, 80 నెంబరుకు పైబడిన సన్నని నూలును మిల్లువారే విరివిగా నిస్తే చేనేత వస్త్రోత్పత్తి గట్టి దెబ్బతింటుందనీ, అందుచేత ఈ నిర్ణయములు రద్దుకావలెననీ చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ ప్రధాన కార్యదర్శి వ్రగడ కోటయ్యగారు తెలియజేస్తున్నారు.

### ఆం. రా. రైతుసంఘం (రిజిస్టర్డ్)

తెనాలి, సెప్టెంబరు 21: అక్టోబరు 15 వ తేదీ సభ్యుల చేర్పించుటకు ఆఖరు తేదీయని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం (రిజిస్టర్డ్) నిర్ణయించింది. గనక ఆ తేదీలోగానే జిల్లాలోని వర్కర్లంతా సభ్యుల చేర్పించవలెనని గుంటూరు జిల్లాసంఘకార్యదర్శి అంబెజగన్మోహన రావుగారు తెలియజేస్తున్నారు.

### శ్రీ జొ. సత్యనారాయణమూర్తి

6780, ఇదాంబావిడి సికింద్రాబాద్, సెప్టెంబరు 21: అ వే. దత్తాత్రేయశర్మగారట్లు వ్రాస్తున్నారు: శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు అస్వస్థులై వున్నందున వారిదివరకు వస్తుమని చెప్పిన సభలకు రాజాలనందుకు చింతిస్తున్నారు.

### అకడమిక్ కౌన్సిల్

బెజవాడ, సెప్టెంబరు 22: గుంటూరు ఎ. సి. కాలేజి భవనంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ అక్టోబరు 3 వ తేదీన సమావేశమవుతుంది. అనుబంధమైన కళాశాలల ఉపాధ్యాయులను కోఆప్ట్ చేసుటకు సంగతి చర్చకు వస్తుంది.

### ఏలూరులో కట్టెలకరువు

ఏలూరు, సెప్టెంబరు 21: ఇక్కడ కట్టెల కరువు ఏర్పడింది. పుల్లలకు ప్రభుత్వం కంట్రోల్ పెట్టిందేగాని అడవిలో కంట్రోల్ లేటుకు విక్రయం స్థిరపరచలేదు. అందుచేత ఈచిక్కువచ్చిందని పట్టణ ఆహార కమిటీ తెలియజేస్తున్నది.

## 102 మంది జూదగాండ్రకు జుల్మానా

### రు 5000 ల జూదపుడబ్బు ప్రభుత్వస్వాధీనం

మచిలీపట్నం, సెప్టెంబరు 22: కలికిరిజూదం కేసులో చెన్నపట్టణపు 111 మందిని (కలికిరి నల్లారి సుబ్బారెడ్డిగారితో సహా) పేరేరు సబ్ మేజస్ట్రీటుగారు: చారణచేసి వారిలో 102 మందికి, ఒక్కొక్కరికి రు 5లు జరిమానా విధించి జూదముడబ్బు రు 5000 ల, చిల్లరను ప్రభుత్వము స్వాధీనపరచుకొనుటట్లు వుత్తర్వుచేసిరి. సుబ్బారెడ్డిగారిపై కేసు త్రోసివేయబడెను. ఈ కేసు సుమారు 1½ సం॥ములుగ విచారణ జరుగుచుండెను. ప్రాసిక్యూషన్ తర్ఫున శ్రీ పి. లక్ష్మీపతిగారును, ముద్దాయిలతరఫున శ్రీ ఆర్. లక్ష్మణరావు, ఆర్. గుర్రప్పశాస్త్రి గారలును వాదించిరి. (స్వ. వి.)

### పర్మిట్ లేక గొర్లనంపితే శిక్ష

మచిలీపట్నం, సెప్టెంబరు 21: మైసూరు రాష్ట్రానికి పర్మిట్ లేకుండా 65 గొర్రెలను పంపించినారనే నేరంపైన నలగురికి చెరి రు 100 ల జరిమానాను మచిలీపట్నం సబ్ డివిజనల్ మేజస్ట్రీటుగారు విధించిరి.

ఇదేమేజస్ట్రీటుగారు, 20 ఎడమలను మైసూరు రాష్ట్రానికి పర్మిట్ లేక తీసుకపోయినారనే నేరంమీద సేలం చిన్నప్పగౌండర్ మరి ఒకనికి చెరి రు 100 ల జరిమానా విధించిరి. (స్వ. వి.)

### మరణములు

#### అష్టకాల పట్టాభిరామయ్యగారు

నెల్లూరు, సెప్టెంబరు 21: ప్రముఖ న్యాయవాదులలో నొకరుగ నుండిన శ్రీ అష్టకాల పట్టాభిరామయ్యగారు అస్వస్థత గా కీర్తిశేషులైరి. కర్తవ్యనిష్ఠకు జనులకు చిరకాలము వీరు ఉపాధ్యక్షులుగనుండిరి.

* * *

కడప: ఈ జిల్లాలో సబ్ మేజస్ట్రీటుగా పనిచేసి ఉపకారవేతనము పుచ్చుకొనుచుండిన శ్రీ యం. జె. నాగేశ్వరరావుగారు 69 ఏట వారి స్వగృహములో నిన్న దివంగతులైనారు. పంచత్వ మొందిరి వారికి ముగ్గురు కొమారులుకలరు. అందులో కృష్ణమూర్తి అదవేరి ప్రత్తిసంఘమునకు కార్యదర్శిగా ఉన్నారు.

* * *

#### అకాల మరణము

కాకినాడ: మహమ్మద్ ఎం. ఏ. రవూఫ్ గారు, ఇన్స్పెక్టరు ఆఫ్ సివిల్ సప్లయిస్, కాకినాడ, గురువారమునాడు గుండెజబ్బుకల్ల గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ హాస్పిటలులో పరలోకగతులైరి.

### ప్రొవిన్షల్ ఆంధ్ర అసోసియేషన్

కటకం, సెప్టెంబరు 22: సభలోత్కళ ఆంధ్రమహాసభలో నిన్న ప్రొవిన్షల్ ఆంధ్ర అసోసియేషన్ ఏర్పాటు చేయడానికి నిశ్చయమైనది. జి. యస్. పి. రావ్, సి. వామనమూర్తిగారలు మరి 28 మంది కలిసిన స్థాయిసంఘం ఎన్నుకోబడినది.

### మదరాసు రేడియో

#### సెప్టెంబరు 25 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 ఈమని సరస్వతి (వీణ) 1-40; 2-30 రికార్డులు. 2-10 సి. యస్. రాజం. 3-0; సా॥ 4-30 యం. ఆర్. గోపాలరత్నం 5-30; రా॥ 8-30 పర్వతనేని వీరయ్యచౌదరి. సా॥ 7-0; రా॥ 10-5 పి. చెంచురామయ్య (మురళి) రా॥ 8-0 రంగులచిత్రాల (తెలుగు నాటిక)

మదరాసు 2. (60-98 మీటర్లు) ఉ॥7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 దూర్పు మొనలు - ఇంటోబిన్మారంగం చే. సత్యనారాయణచే తెలుగుప్రసంగం.

#### సెప్టెంబరు 26 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 అలమేలు మంగమ్మాళ్. మ॥1-40; 2-30 రికార్డులు. మ॥ 3-0; సా॥ 4-30 ప్రయాగ నరసింహశాస్త్రి (ఖమగీతాలు) 5-30; రా॥ 7-10 పి. కళింగరావు. 7-45 పాట పాడింపు కవి - దర్పలా - జే. కుక్కిలేనాథశాస్త్రిచే తెలుగుప్రసంగం. రా॥ 8.0 టి. బృందా. మురళి. రా॥ 10-0 ఈమని శంకరశాస్త్రి (వీణ)

మదరాసు 2. (60,98 మీటర్లు.) ఉ॥ 7-40 మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 6-40 రంగస్థలం. రా॥7-0 కళింగరావు. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 ఈమని శంకరశాస్త్రి (వీణ)

### న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 23:

| న్యూయార్కు పర్వితి: | |
|---|---|
| అక్టోబరు | 21-47/21 48 |
| డిసెంబరు | 21.40 / 21.40 |
| జనవరి | 21.35 / 21.35 |
| మార్చి | 21.30 / 21.31 |
| మే | 21.14 / 21.14 |
| జూలై | 20.85 / 20.89 |
| మిడ్లింగ్ హూపరు | 21.89 |
| అక్టోబరు (గరిష్టధర) | 21.48 |
| (కనిష్టధర) | 21.40 |

అక్టోబరు వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటి ప్రారంభం వెల | 21.47 |
| నిన్న .. | 21.40 |
| నేటి ముగింపు వెల | 21.47 |
| నిన్న .. | 21.43 |


చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంయనవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకవేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, బైనాబజారురోడ్డు, మద్రాసు.




100 సంవత్సరములు జగత్ ప్రసిద్ధము

అసల్ మిస్రీ

పట్టం పాడుము
(అందరి మెప్పు బడసినది)
పోలి షణ్ముఖములను చూచి మోసపోకుడు
నేడే మీకు కావలసినందుకు పాయుడు
ఒరిజినల్ షణ్ముఖం పట్టణం పౌడర్
కనాట్ ప్లేస్ న్యూఢిల్లీ.

25.9-44 Telegram Address:— "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.
పావురంమార్కు వజ్రములు




నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.
కోరినవారికి క్యాటలాగు ఉచితము.
జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,
మరాపువ్యాపారము,
బిగ్ బజారు, : : తిరుచినాపల్లి.

ఎల్లప్పుడు
ఆర్. సి. మిస్కీ యింగువ
వాడుడు. అది యింగువలలో శ్రేష్ఠమైనది.
రక్తవృద్ధిగావించి, జీర్ణకోశం చక్కపరచును

సరా వ్రయిస్ బిగురు

కాలిసీసాలు, వాసన ద్రవ్యములు, కాగితములను అమ్మబడును.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press: No. 7, Thambu Chetty Street, G. T., Madras.